కొమ్ము శ్రీనివాస్ 9666 023180, 8096 660656

తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :03, సంచిక :25 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం మే 08, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 8096660656



## ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

- ☛సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
- ☛అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ☛ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- ☛24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ☛ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- ☛అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,7(తెలుగు - వెలుగు):** 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు

వివరాలు 2లో



భారత సైనిక పాటవానికి

## సెల్యూట్

- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టించాల్సిందే: కెసిఆర్

**హైదరాబాద్,7(తెలుగు - వెలుగు):** భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా తాను గర్వపడుతున్నాని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏరూపంలో ఉన్నా.. ఏ దేశంలో వున్నా.. ప్రపంచ

వివరాలు 2లో


## ఓ వైపు ఆపరేషన్ సింధూర్ మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్



**న్యూఢిల్లీ,మే7(తెలుగు - వెలుగు):**పహల్గాం ఉగ్రదాడితో భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్న వేళ... 'ఆపరేషన్ సిందూర్'పేరిట భారత్ మెరుపు దాడులతో గట్టి సమాధానం ఇచ్చింది. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ తామూ దాడులు చేస్తామని ప్రేలాపనలు పేలుతోంది. మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సంక్షోభ సమయంలో పౌరులు ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై అవగాహన కల్పించాలని కేంద్రహోం శాఖ నిర్ణయించింది. దానిలో భాగంగా దేశవ్యాప్తంగా సాయంత్రం నాలుగు గంటలకు మాక్ డ్రిల్స్ ప్రారంభమయ్యాయి. ఈ మాక్ డ్రిల్స్‌లో పాల్గొనాలని ఆయా జిల్లా అధికార యంత్రాంగాలు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోమ్‌గార్డ్స్, ఎన్‌సీసీ కోర్, ఎన్‌ఎస్‌ఎస్, నెహ్రూయువ కేంద్ర సంఘటన్, కాలేజ్‌లు, స్కూల్ విద్యార్థులకు ఇప్పటికే కేంద్రం పిలుపునినిచ్చిన సంగతి తెలిసిందే.దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లోని 259 లొకేషన్లలో మాక్ డ్రిల్స్ నిర్వహించారు. దాదాపు 50 సంవత్సరాల తర్వాత దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ చేపట్టడం గమనార్హం. కార్గిల్ యుద్ధ సమయంలో అవి సరిహద్దు జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ వంటి సరిహద్దు రాష్ట్రాలకే పరిమితం అయ్యాయి. ఈ సారి మాత్రం దేశవ్యాప్తంగా కీలక ప్రదేశాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. శత్రు యుద్ధ విమానాలు, క్షిపణులు, డ్రోన్లు దూసుకొస్తున్న వేళ ప్రజల సన్నద్ధత కోసం వీటిని నిర్వహిస్తున్నారు. ఇందులో సైరన్ అత్యంత కీలకమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సైరన్ మోతలు వినిపించాయి.

## ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

- ☛పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి
- ☛కేబినెట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ






**న్యూఢిల్లీ,మే7(తెలుగు - వెలుగు):** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు– తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత

వివరాలు 2లో



దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల

## మూసివేత

- ఈ నెల 10 వరకు విమాన రాకపోకలపై నిషేధం
- విమానాలను రద్దు చేసిన పలు విమానయాన సంస్థలు

**న్యూఢిల్లీ,మే7(తెలుగు - వెలుగు):** పహల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు పాల్పడింది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత గగనతలంలో కొంత మేర కేంద్రం ఆంక్షలు విధించింది. దీంతో ఇప్పటికే అనేక విమాన సర్వీసులు

వివరాలు 2లో

## ఏడాదిలో 57వేల ప్రభుత్వోద్యోగాలిచ్చాం

☛హామీలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే... మాపై విమర్శలా..? ☛దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ☛ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడులు ☛రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్,మే7(తెలుగు - వెలుగు):**ంలో ఏడాది వ్యవధిలోనే 57వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వానికే దక్కిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ లో "నాట్కో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల" నూతన భవనాన్ని ప్రారంభించి.. మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి

వివరాలు 2లో



## పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

- హైదరాబాద్ ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదు
- ప్రకటన విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,మే7(తెలుగు - వెలుగు):** ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో దేశవ్యాప్తంగా గర్వభావాలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'జై హింద్!' అంటూ ప్రారంభించిన ఆయన ప్రకటనలో,

వివరాలు 2లో

## దేశంలో భయానక పరిస్థితులు లేవు

- ప్రజలు అప్రమత్తంగా ఉంటే చాలు
- నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్



**హైదరాబాద్,7(తెలుగు - వెలుగు):**దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సూచించారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడవద్దని అన్నారు. పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్త

వివరాలు 2లో

## భారత సైనిక పాటవానికి సెల్యూట్

(మొదటి పేజీ తరువాయి)

మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత వీరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశరక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టు-గా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

## ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించాలి

### - ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించిన ఓవైసీ

**హైదరాబాద్,మే7(తెలుగు - వెలుగు):** పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపుదాడులు చేయడాన్ని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ స్వాగతించారు. ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించేందుకు మరిన్ని దాడులుచేయాలన్నారు. సిందూర్‌పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సానుకూలంగా స్పందిం చారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ బలగాలు చేసిన దాడులను తాను స్వాగతిస్తున్నానని అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఇంకా కఠినమైన చర్య లు తీసుకోవాలన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదు పాయాలను పూర్తిగా నాశనం చేయాలని చెప్పారు. జై హింద్.. ఆపరేషన్ సిందూర్ అని అసదుద్దీన్ ఒవైసీ పూర్తి మద్దతు పలికారు.

## దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల మూసివేత


(మొదటి పేజీ తరువాయి)

రద్దయ్యాయి. బుధవారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. శ్రీనగర్, లేహ్, అమృత్‌సర్, చండీగఢ్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిచి పోయాయి. ఈ నెల పదివారకు ఆయా విమానాశ్రయాల నుంచి రాకపోకలను నిషేధించారు. అలాగే విమానసర్వీసులను రద్దుచేశారు. ఈ క్రమంలోనే ప్రముఖ విమానాయాన సంస్థ ఇండిగో కీలక ప్రకటన చేసింది. మే 10వ తేదీ వరకు 165కు పైగా విమానాలను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది. గగనతలంపై ఆంక్షల నేపథ్యంలో అమృత్‌సర్, బికనేర్, చండీగఢ్, ధర్మశాల, గ్వాలియర్, జమ్మూ, జోధ్‌పూర్, కిషన్‌గఢ్, లేహ్, రాజ్‌కోట్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల నుంచి మే 10వ తేదీ ఉదయం 5.30 గంటల వరకు 165కి పైగా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నామని ఇండిగో ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రయాణికులు ఎప్పటి కప్పుడు అప్‌డేట్‌లను చూసుకోవాలని తెలిపింది. ఆయా విమాన ప్రయాణికులు రీషెడ్యూల్ లేదా టికెట్ క్యాన్సిల్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు- వెల్లడించింది. ఇందుకు ఎలాంటి అదనపు ఛార్జీలు లేవని, క్యాన్సిల్ చేసుకుంటే పూర్తి రీఫండ్ కూడా ఇస్తామని పేర్కొంది.ఎయిర్‌ఇండియా కూడా ఇదే విధమైన ప్రకటన చేసింది. మే 10వ తేదీ ఉదయం వరకు శ్రీనగర్, జమ్మూ, లేహ్, జోధ్‌పూర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్, చండీగఢ్ ఎయిర్‌పోర్టులకు తమ విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు- వెల్లడించింది. ప్రయాణికులకు వన్-టైమ్ రీషెడ్యూల్ ఛార్జీల మినహాయింపు కల్పించింది. లేదా పూర్తి రీఫండ్ ఇస్తామని తెలిపింది. స్పైస్‌జెట్, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ విమనాలు కూడా రద్దయ్యాయి.

## దేశంలో భయానక పరిస్థితులు లేవు

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ మాక్‌డ్రిల్‌ను సీవీ ఆనంద్ పర్యవేక్షించారు. మాక్ డ్రిల్ అనంతరం సీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించామని సీవీ ఆనంద్ తెలిపారు. రెండు నిమిషాల పాటు- సైరన్ మోగించి అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. నాలుగు ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్లుగా మాక్‌డ్రిల్ చేశామని చెప్పారు. దాడులు జరిగితే తీసుకునే చర్యలు చేసి చూపించామని అన్నారు. క్షతగ్రాతులను తరలించే విధానంపై మాక్‌డ్రిల్ నిర్వహించామని తెలిపారు. అగ్నిమాపక, వైద్య సిబ్బంది చేపట్టే చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించామని అన్నారు. ప్రస్తుత పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ మాక్‌డ్రిల్ చేపట్టామని తెలిపారు. జరిగిన లోపాలను సమీక్షించుకుని మరింత మెరుగ్గా చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడొద్దని సూచించారు.



## ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ-సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్‌లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధికారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు- అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు.ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పె÷-లళైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. -టె-ర్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా.. అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.

## పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

సాయుధ దళాల విజయంపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశ సరిహద్దుల్లో సైన్యం చూపిన ధైర్యాన్ని చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదని, నగరంలోని పరిస్థితులు పూర్తిగా అదుపులో ఉన్నాయని మంత్రి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల భద్రత చర్యలు చేపడుతోందని వెల్లడించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా, వెంటనే సమీప పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. భారతదేశం అంతర్భాగంలో కానీ, సరిహద్దుల్లో కానీ మనం ఎప్పుడూ గెలవాలని, ఎప్పుడూ ధైర్యంగా ఉండాలని, ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే భద్రతా చర్యలకు తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. అంతర్గత భద్రత విషయంలో కేంద్రం కఠినంగా వ్యవహరించాలని కాంగ్రెస్ తీర్మానించినట్లు- తెలిపారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. చివరగా, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## ఏడాదిలో 57వేల ప్రభుత్వోద్యోగాలిచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

గదులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తుందన్నారు. ఈ ప్రక్రియలో నిపుణులను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడుల్లో చదివే విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను కరిక్యులంలో భాగం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో భరోసా కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న పదోన్నతులను కల్పించామన్నారు. పాఠశాలల నిర్వహణ కోసం ప్రత్యేకంగా అమ్మ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు కావాలనే పనిగట్టుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. పదేళ్లుగా పేదలకు ఇళ్లు ఇవ్వకుండా బీఆర్‌ఎస్ కాలం వెళ్లదీసి... ఇప్పుడు మాపై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది ప్రజల కోసం పని చేసే ప్రభుత్వమని, దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్య, నాట్కో సంస్థ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, పీఎస్‌ఆర్ కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో విజయవంతంగా మాక్ డ్రిల్

### ● సైరన్ మోగడంతో పలుచోట్ల ప్రజల అప్రమత్తం



**హైదరాబాద్,మే7(తెలుగు - వెలుగు):**పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్ళ, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్ డీఓ, మౌలాలి ఎన్ఎఫ్‌సా÷ఖలో అధికారులు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు- ఈ కార్యక్రమం కొనసాగింది.

## కృష్ణా నీటి అక్రమ వాడకాలకు చెక్

### ● పలుచోట్ల టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి
### ● పోలవరం బ్యాక్ వాటర్ ముప్పు తప్పించాలి
### ● కేంద్ర జల సంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,మే7(తెలుగు - వెలుగు):** కృష్ణా నది నుంచి ఎపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్సీ సూచించిందని చెప్పారు.అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు- వెల్లడించారు. ఇంకా సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టీ-ఎంసిల నీటిని త్వరితగతిన కేటాయించాలని కోరారు. వీటితోపాటు- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు మొత్తం 90 టీ-ఎంసిలు అవసరమని, తక్షణమే 45 టీఎంసులను ముందుగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.



## కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు

### ● 26మంది మావోయిస్టుల హతం

**రాయపూర్,మే7(తెలుగు - వెలుగు):** తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయి.మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం, 08 మే 2025



# జూనియర్ కళాశాల నిర్మాణానికి రూ. 1.0 లక్ష విరాళం ఇచ్చిన నాగార్జున హాచరీస్



కొందుర్గ్ మండలంలోని అగిర్యాల గ్రామంలో గల నాగార్జున హాచరీస్ షాద్ నగర్ పట్టణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి రూ. 1.0 లక్ష రూపాయల విరాళాన్ని విరాళం అందించారు.కొందుర్గ్ మండల అధ్యక్షుడు కృష్ణా రెడ్డి ద్వారా ఇట్టి విరాళాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి అందించారు. అత్యాధునిక వసతులతో కళాశాలను నిర్మించి గ్రామీణ ప్రాంతాల నుంచి షాద్ నగర్ కు వచ్చే పిల్లలకు నాణ్యమైన వైద్య అందించాలనే లక్ష్యం గొప్పదని నాగార్జున హాచరీస్ యాజమాన్యం తెలిపింది..

# ఆపరేషన్ సింధుర్... పాకిస్తాన్‌కి చావు దెబ్బ

**- జాతీయ బీసీ సేన జిల్లెడు చౌదరిగూడెం మహిళా మండల అధ్యక్షులు ప్యాట జయ శ్రీకాంత్**




జాతీయ బీసీ సేన మహిళా విభాగం చౌదరిగూడ మండల అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ మాట్లాడుతూ, భారత సైన్యం విజయవంతంగా అమలు చేసిన ఆపరేషన్ సింధుర్ పాకిస్తాన్‌కు గట్టి హెచ్చరికగా నిలుస్తుందని తెలిపారు"మోదీ నాయకత్వంలో భారత్ తన శత్రువులకు తగిన సమయంలో తగిన బుద్ధి చెప్పగలదు అన్న విషయాన్ని మళ్ళీ నిరూపించింది. ఇది కేవలం ఆపరేషన్ కాదు, దేశ ఆత్మగౌరవానికి ఇచ్చిన బలమైన సమాధానం," అని ఆమె స్పష్టం చేశారు.అంతేకాకుండా, "దేశ భద్రత కోసం తీసుకునే ప్రతి చర్యకు మేము మహిళలుగా, జాతీయ బీసీ సేన సభ్యులుగా, గర్వంగా మద్దతు ఇస్తాం. ఈ దేశాన్ని కాపాడే యువత, మహిళా శక్తి మోడి తో ఉంది. పాక్‌కు ఇది చావుదెబ్బ %–% బుద్ధి చెప్పే చరిత్రాత్మక పాఠం," అని వ్యాఖ్యానించారు..

# ఉషా ముల్లపూడి కమాన్ వద్ద ఘనంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతి వేడుకలు క్షత్రియ యూత్ ఫెడరేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉషా ముళ్ళపూడి కమాన్ దగ్గర ఉన్నటువంటి అల్లూరి సీతారామరాజు విగ్రహానికి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని ఎదిరించి వారిని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ప్రజల హృదయాలలో చిరస్మరణీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.







భరత్ నగర్ కాలనీలోని ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ట్రాఫిక్ ఇబ్బందుల పరిష్కారం కోసం ట్రాఫిక్ సిఐ గారు మరియు టౌన్ ప్లానింగ్ ఏసిపి గారు, తెలుగు వెలుగు దినపత్రిక ప్రతినిధి జగదీష్ స్థానికులతో కలిసి కాలనీలో పర్యటించారు. ప్రధానంగా మార్కెట్ రోడ్ లో వీధి వ్యాపారుల ఆక్రమణల వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది అని అధికారులు గుర్తించారు. అంతేకాకుండా కాలనీవాసులు కాలనీలోకి ప్రవేశించేటువంటి మార్గంలో చలానాలు విధించడం నిలిపివేయాలి అని, స్థానికులు అధికారులను కోరారు, కాలనీలో నివసించే ప్రజలందరూ కూడా అల్పాదాయ వర్గాలకు చెందినవారు అని ట్రాఫిక్ వారు విధించే చలానాల వలన ఆర్థికంగా చాలా నష్టపోతున్నారని తెలియజేశారు. భరత్ నగర్ కూరగాయల మార్కెట్ నుండి పోచమ్మ టెంపుల్ మీదుగా గూడ్స్ షెడ్ రోడ్డులోకి వెళ్లే మార్గం ఇరువైపులా కొందరు వ్యక్తులు డబ్బాలు పెట్టి వీధి వ్యాపారుల దగ్గర అద్దె వసూలు చేస్తున్నారని , అందువల్ల భరత్ నగర్ కాలనీ లో ప్రతిరోజు ఒక సంత నిర్వహిస్తున్న టువంటి వాతావరణం నెలకొంది అన్నారు. వీరి వల్ల స్థానికంగా షాపులు పెట్టుకుని అద్దెలు చెల్లిస్తూ వ్యాపారం చేసుకుంటున్నటువంటి వ్యాపారస్తులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. దీనిపట్ల టౌన్ ప్లానింగ్ అధికారులు మరియు ట్రాఫిక్ అధికారులు చర్యలు తీసుకొని సమస్య పరిష్కరించాలి స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పట్లోళ్ల నాగిరెడ్డి గారు ,పట్టాభి గారు, రవీందర్ గారు, వెంకటేష్ యాదవ్ గారు, నరేష్ గారున, మాక్బుల్ గారు,మరియు కాలనీ వాస్తవ్యులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రత కోసం జరిగే యుద్ధంలో మేము మీ వెంటే ..!

- **శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు**
- **షాద్ నగర్ నియోజకవర్గ పర్యటనలో స్పష్టీకరణ**
- **షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పర్యటన**








**షాద్ నగర్:** దేశంలో శాంతి సామరస్యాన్ని కాపాడుతూ.. దేశ రక్షణ కోసం జరుగుతున్న యుద్ధానికి తప్పకుండా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర ప్రజలు అందరూ భారత ప్రభుత్వం వెంటనే ఉంటారని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ, కొత్తూరు ఉమ్మడి మండలాల్లో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర్ చేపట్టిన పరాక్రమానికి తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఎంతో సాహసోపేతంగా ఆర్మీ జవానులు చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో గొప్పదని అన్నారు. కోట్లాదిమంది భారతీయులు భారత్ వెంట అండగా నిలుస్తారని ఆయన అన్నారు. దేశ సమగ్రత కాపాడడం కోసం జరుగుతున్న ఈ యుద్ధంలో తమ పార్టీ అధినేత రాహుల్ గాంధీ సంఘీభావం ప్రకటించారని ఆయన వెంట తాము కూడా దేశ రక్షణలో భాగస్వాములు అవుతామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. దేశంలో రాజకీయాల పరంగా సిద్ధాంతాల పరంగా వేరు అయినప్పటికీ దేశ సమగ్రతను శాంతి సామరస్యాన్ని కాపాడడానికి తామందరం ముందుగా భారతీయులమే అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నంలో అందరం అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. అనంతరం స్థానిక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని ప్రభుత్వ సహాయ సహకారాలు ఈ నియోజకవర్గానికి ఎల్లవేళలా అండగా ఉంటాయని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ప్రజాప్రతినిధులకు స్థానికులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గాంలో జరిగిన ఉగ్రవాద చర్యకు భారత్ ప్రతీకార చర్య

- **భారత్ తో పెట్టుకుంటే" పాకిస్థాన్ నేల మట్టం అవుతుంది**
- **యెంకనోళ్ళ వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



ఇటీవల జమ్మూ కాశ్మీర్ లోని పహోల్గంలో పర్యాటకుల పై విచక్షణ రహితంగా కాల్పులు జరిపిన ఉగ్రవాదులనుభారత్ సైన్యం రాత్రి ఉగ్రవాద స్థావరాలపై మెరుపు దాడులు జరిపారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో మరియు పాకిస్థాన్ లో మొత్తం 9 చోట్ల భారత వైమానిక దళం ఉగ్రవాదుల స్థావరాలను నెల మట్టం చేశారు. ఇది నయా భారత్ అని భారత్ తో పెట్టుకుంటే ప్రతీకార చర్యలు తప్పవని భారత సైన్యం నిరూపించింది. పాకిస్థాన్ ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూ వారికి ఆశ్రయం ఇస్తూ సహకరిస్తుంటే భారత్ చూస్తూ ఊరుకోదని నిరూపించిందిసిందూర పేరుతో భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై రాత్రి మెరుపు దాడులు చేయడం పట్ల యావత్తూ భారత్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారుకేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధాని నరేంద్రమోదికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

- **బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్**
- **జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కోఆర్డినేటర్ వినోద్ నాయక్ కు ఘన సన్మానం**




పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్ అన్నారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ జిల్లేడు చౌదరిగూడ మండల కోఆర్డినేటర్ గా చింతకుంట తండాకు చెందిన పాత్లవత్ వినోద్ నాయక్ నియమితులైన సందర్భంగా చౌదరిగూడ మండల కేంద్రంలో పాత్లవత్ వినోద్ నాయక్ ను ఘనంగా సన్మానించిన అనంతరం మాట్లాడారు. మారుతున్న వాతావరణానికి అనుగుణంగా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం మానవాళిపై ఉందని, క్షేత్రస్థాయిలో పర్యావరణం పై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలపైన.స్వచ్ఛంద సంస్థల పైన, పర్యావరణ ప్రేమికుల పైన ఉందని అభిప్రాయపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ హరితహారం అనే కార్యక్రమాన్ని చేపట్టి అడవుల శాతాన్ని పెంచారని, ఆ ఘనత కేసిఆర్ కు దక్కిందని గుర్తు చేశారు. పార్టీలకతీతంగా అనువైన ప్రతి చోట మొక్కలను పెంచాలని, పర్యావరణ పరిరక్షణ కోసం గ్రీన్ చాలెంజ్ ఇండియా అనే పేరుతో మాజీ ఎంపీ సంతోష్ కుమార్ కృషి చేయడం అభినందనీయమని, ఆయనకు తోడుగా మనమందరం నిలవాలని కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు నటరాజ్, నర్సింగరావు, బాబు రావు, సత్య ప్రమోద్, జబ్బార్, అక్రమ్, రామచంద్రయ్య, గుండు అశోక్, ఇస్మాయిల్, మల్లేష్, నర్సింలు, పాండు, జహంగీర్, రాంచరణ్, ఆంజనేయులు, శివరాజ్, అసిఫ్, చందు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌కు గుణపాఠం చెప్పిన భారత్..

- **మోడీ గారు ఏ చర్య చేపట్టినా 140 కోట్ల భారతీయులు అండగా నిలవాలి..**
- **ఆపరేషన్ విజయవంతం అయిన సందర్బంగా రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ధన్యవాదములు..**
- **బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**



పాక్ లోని ప్రజాప్రతినిదులు ఉగ్రవాధులను ప్రోత్సహిస్తూ తీవ్రవాదాన్ని పెంచుతున్నారని శ్రీవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. ఇటీవల కాశ్మీర్ ప్రాంతం పహల్గం లో పాక్ ఉగ్రవాదులు విచక్షణారహితంగా చేసిన దాడిలో అమాయకులైన 26 మంది భారతీయ హిందువులు చనిపోయారని, మహిళల ముందు మగవారి బట్టలు విప్పి మతం అడిగి నుదుటన క్రూరంగా కాల్చి చంపి హిందూ మహిళల నుదుటి సిందూరం తుడిచారు ఈ చర్యను ప్రపంచం అంత ఖండించింది. పహల్గామ్ దాడి అత్యంత హేయమైనదని తెలిపారు. అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలను పాక్ తప్పుదారి పట్టిస్తోందని, ఉగ్రవాదానికి పాకిస్థాన్ స్వర్గధామంగా మారిందని అన్నారు. ముంబై దాడుల తర్వాత ఇదే పెద్ద దాడి అని, జమ్మూకశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోవడమే ఉగ్రవాదుల పన్నాగమని చెప్పారు. పహల్గామ్ దాడికి దీటైనా చర్యగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత సైన్యం పాక్ లోని ఉగ్రవాదుల 9 స్థావరాలపై దాడి చేసి, 80 మంది ఉగ్రవాదులను మట్టుపెట్టిందని అన్నారు. వీర వనితలు పుట్టిన నేల భారతదేశం అని ఆపరేషన్ సింధూర్ లో తొలిసారి ఆర్మీ మహిళలు పాల్గొని త్రివిధ దళాల సాక్షిగా మిస్సైళ్ల రూపంలో దూసుకెళ్లి ఉగ్రమూకలను మట్టుబెట్టారని అన్నారు.ఇప్పటికైనా భారత్ పై పాక్ తీవ్రవాద దాడులను ఆపాలని,లేదంటే భారత సైన్యం తలుచుకుంటే ప్రపంచ పటంలో పాక్ ఉండదని హెచ్చరించారు.అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్బంగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి వర్యులు రాజ్ నాథ్ సింగ్ కి శ్రీవర్ధన్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.

# ఇది ట్రైలర్ మాత్రమే!

**- పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, బీజేపీ యువ నాయకుడు**



ఆపరేషన్ సింధుతో మోదీ నాయకత్వం ఎలా ఉంటుందో చూపించాం %–%ఇది పూర్తిగా యుద్ధం కాదు%ొ% ఇది ట్రైలర్ మాత్రమే!"పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ: 'భారతదేశం శాంతికాముక దేశం. కానీ శాంతిని అడ్డుకోవాలంటే, శత్రువులకు షాక్ ఇవ్వగల శక్తి కూడా మోదీ పాలనలో ఉంది.పాకిస్తాన్ ఎప్పటికైనా గుర్తుపెట్టుకోవాలి %–% ఇది 1947 కాదు%ొ% ఇది న్యూ ఇండియా!పొరబాటుతో మళ్లీ అడుగు పెడితే%ొ% ట్రైలర్ కాదు, పూర్తి సినిమా చూపిస్తాం!"బీజేపీ యువతగా మేము దేశ భద్రత కోసం తీసుకున్న ఈ చర్యకి శతశత నమస్సులు. పాక్ గుండెల్లో బాంబే పేల్చినది.దేశం ముందు, దేశ భద్రత విషయంలో సున్నా తేడా ఉండదు. దేశంపై కన్నేసిన ప్రతి శత్రువుకు%ొ% ఒక్క సమాధానం %–% మోదీ స్టైల్ దెబ్బ! మేము దేశంతో ఉన్నాం%ొ% మోదీ గారి నిర్ణయాలతో ఉన్నాం%ొ% భారత్ గర్వపడేలా నిలుస్తాం!"మోదీ నాయకత్వం వెనక %–% మేము ఎప్పుడూ రెడీ!

# రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి.

- కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి వీడనాడాలి..
- సిపిఎం మండల కన్వీనర్ ఈశ్వర్ నాయక్..



నిత్యం ప్రమాదాలు గురవుతున్న పట్టించుకోకుండా రోడ్లు రోడ్డుపై కంకర వేసి వదలడం సమంజసం కాదని సిపిఎం మండల కన్వీనర్ ఈశ్వర్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోడ్డు కమ్మదనం నుండి మధురపూర్ రోడ్డు నిర్మాణం సందర్భంగా రోడ్డు కాంటాక్ట్ తీసుకున్న వ్యక్తి కేవలం రోడ్డుపైకి అందరు వేసి వదిలేయడం ద్వారా అనేక ప్రమాదాల గురవుతున్నారని అనేకమంది ప్రమాదాల గురి ఆసుపత్రుల పాలవుతున్నారని వారు అన్నారు. రోడ్లు చాలా దారుణంగా ఉన్నాయని, నిర్మాణ పనులు చేపట్టేందుకు పనులు ప్రారంభించి మధ్యలో నిలిపివేయడం అన్యాయమని మండిపడ్డారు.. కొత్త రోడ్లు నిర్మాణ పనుల కోసం బూడిద కంకరాళ్లు వేయడంతో దాని ద్వారా వచ్చే దుమ్మూ ధూళి వల్ల పాదచారులకు, వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. వాహనాల వేగం వల్ల రాళ్లు ఎగురుకుంటూ ప్రయాణికులపై పడే ప్రమాదం గతంలో జరిగిందని, దీనివల్ల అనేక మంది గాయాలపాలైనట్లు తెలిపారు. వాహనాల రాకపోకల వల్ల దుమ్మూ, ధూళి పెరగడంతో ఎదురుగావచ్చే వాహనాలు కనిపించే పరిస్థితి లేదని, దానివల్ల ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందదని వివరించారు. కావున వెంటనే ఆర్ అండ్ బి అధికారులు, స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించి రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు..

# ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలి

- ఆపరేషన్ సింధూర్ గర్వకారణం
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి




ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని, భారత్ చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ దేశానికే గర్వకారణం అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్ నగర్ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఆపరేషన్ సింధూర్ మొదలుపెట్టిన సందర్భంగా భారత ప్రభుత్వాన్ని ప్రశంసిస్తూ ఆయన మీడియాతో ఫోన్లో మాట్లాడారు. ఉగ్రవాదాన్ని రూపుమాపే విధంగా లష్కర్ ఏ తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ ను ఆయన సంపూర్ణంగా అభినందించారు. ముష్కరుల చర్యలకు ఇది తగిన గుణపాఠం అని ఇంకా చాలా గుణపాఠాలు ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్ కు నేర్పించాలని ఆయన భారత ప్రభుత్వాన్ని కోరారు. దేశ ప్రజలు ఇంకా ప్రపంచంలోని అనేక మెజార్టీ దేశాలు భారత్ నిర్ణయం వెంట మద్దతుగా నిలిచాయని ఆపరేషన్ సింధు పరిపూర్ణంగా విజయం సాధిస్తుందని ఆయన ఆశించారు. యుద్ధం అనివార్యమైనప్పుడు కచ్చితంగా భారత్ యుద్ధ నీతితోనే పాకిస్తాన్ దేశానికి సమాధానం చెబుతుందని తను ఆశిస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాద స్థావరాలను మట్టుపెట్టినందుకు ఆర్మీ జవానులను అభినందిస్తూ ఆయన ధన్యవాదాలు తెలిపారు..

# దెబ్బకి దెబ్బ తీసిన నా భారత సైనికులకు నా సెల్యూట్

- బీజేపీ షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య




రాత్రి భారత ఆర్మీ అమలు చేసిన ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్‌లో ఉన్న 9 ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయడం భారత ప్రజలందరికీ గర్వకారణం అయింది. దేశాన్ని కాపాడేందుకు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న మన భారత ఆర్మీ జవాన్లకు బీజేపీ షాద్‌నగర్ అసెంబ్లి ఇంచార్జ్ అందే బాబయ్య హృదయ పూర్వక అభినందనలు మరియు ఘన సెల్యూట్ తెలియజేశారు.మన దేశ ఆర్మీ తలుచుకుంటే చాలు%౯౦% పాకిస్తాన్‌ను చీమల మాదిరిగా నలిపేయగలదు.ఈ ఆపరేషన్ దేశ శత్రువులకు స్పష్టమైన సందేశం ఇచ్చింది %-%భారతం మౌనంగా ఉంది అంటే బలహీనత కాదు%౯౦% సహనం!ఆ సీమ దాటి వచ్చిన ప్రతిసారీ దెబ్బకి దెబ్బ తగలటం ఖాయం!పహల్గాం లాంటి ఘటనలు మళ్లీ తలెత్తే పరిస్థితి వస్తే, ఈసారి భారత్ ఊరుకోదు.మోదీ లాంటి ధీర నాయకుడు ఉన్న దేశాన్ని పరీక్షించే ధైర్యం ఎవరికీ ఉండకూడదు.పాకిస్తాన్‌లో ఉన్న ఉగ్రవాద శిబిరాలకు ఇదే గట్టి హెచ్చరిక:భారత్ కన్నెత్తి చూసిన ప్రతి శత్రువు%౯౦% మట్టిలో కలవాల్సిందే!ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు నిలుస్తున్న ఈ తరుణంలో మన దేశ భద్రత, సమగ్రతపై ఎవరు యత్నించినా వారి ఆఖరి గాలి భారత్ నుంచే ఊదిపోవడం ఖాయం.

# కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ సమస్యలపై ఎంపీకి వినతి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్‌పల్లిలోని కెపిహెచ్బి డివిజన్ ఐదవ ఫేస్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ సొసైటీ వారు కాలనీలో ఎదుర్కొంటున్న పలు సమస్యలు మౌలిక సదుపాయాల పరిష్కారానికై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులతో కలిసి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు తక్షణమే సిఫార్సులు చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ముక్కంటి, ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి, సభ్యులు వివి రావు, డివిఎస్ రాజు, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారత సాయుధ దళాల పనితీరును చూస్తుంటే గర్వంగా ఉంది

- పహల్గం ఉగ్రదాడితో దేశం మొత్తం కన్నీళ్లు కార్చింది
- నేడు సాయుధ దళాల పోరాటపటిమను చూస్తూ సంతోషిస్తుంది
- దేశ రక్షణలో సైనికులది వెలకట్టలేని పాత్ర
- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్



ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద నిర్మూలనే లక్ష్యంగా భారత సాయుధ దళాలు జరుగుతున్న దాడులను చూస్తుంటే చాలా గర్వంగా ఉందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు. పహాల్గం ఉగ్రదాడితో అమాయక దేశ ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఆ బాధతో దేశ మొత్తం కన్నీరు పెట్టిందని గుర్తుచేశారు. ఆ దాడికి ప్రతీకారంగా దేశ సాయుధ దళాలు ఉగ్రవాదుల స్థావరాల నిర్మూలనకు ఆపరేషన్ సింధూర్ పేరు తో తమదైన శైలిలో దాడులకు పాల్పడడానికి చూసి దేశ ప్రజలు సంతోషిస్తున్నారని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు దేశ రక్షణలో సైనికుల పాత్ర వెలకట్టలేనిదని, సాయుధ దళాల పోరాటపటిమా దేశ ప్రజలకు గర్వకారణమని అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన దాడులతో ఉగ్రవాదం పూర్తిస్థాయిలో కనుమరుగు కావాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు..

# భారతమాత నుదుటిపై "సింధూరం"

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఇండియన్ ఆర్మీని చూసి గర్వపడుతున్నాం




భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌పై షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పందించారు. తీవ్రవాద శిబిరాలను పూర్తిగా తుడిచిపెట్టే శక్తి ఆర్మీకి ఉందని ఇండియన్ ఆర్మీని చూసి గర్విస్తున్నానని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ మన భరతమాత నుదుటిన ఉన్న సింధూరం అని ఇది మొదటి శుభసంకేతమని ఆయన పేర్కొన్నారు. జమ్ము కశ్మీర్లోని పహల్గామ్ ఉగ్రదాడిపై భారత్ ప్రతీకారం తీర్చుకుందనీ ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్లోని ఉగ్రవాద స్థావరాలపై ఇండియన్ ఆర్మీ మెరుపుదాడులకు దిగడం పాకిస్తాన్ ఇలాంటి ఉగ్రవాద దేశానికి చెంపపెట్టు లాంటిదని అన్నారు. ఈ దాడుల్లో 30 మంది ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోందనీ ఇక ఆపరేషన్ సింధూర్‌ను ప్రతీఒక్కరూ సమర్ధిస్తున్నారనీ ఎమ్మెల్యే తెలియజేశారు. అధికార విపక్ష నేతలు, భారత ప్రజలు ఇతర అగ్రదేశాల నాయకులు సైతం అందరూ కూడా ఆపరేషన్ సింధూర్‌ను సమర్థిస్తూ జైహింద్ అంటూ పోస్టులు పెడుతున్నారన్నారు. ఇండియన్ ఆర్మీ మెరుపు దాడులపై స్పందిస్తూ ఎమ్మెల్యే శంకర్ భారత దేశ ఆర్మీకి సెల్యూట్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని కోరారు. నియోజకవర్గ ప్రజల తరఫున ఆర్మీకి, ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలిపారు.

# హద్దు మీరారు బుద్ధి చెబుతున్నారు: సామాజికవేత్త వంగూరి గంగిరెడ్డి



పొరుగు దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, ప్రపంచ దేశాల ప్రజలందరూ వసుధైక కుటుంబంగా ఉండాలన్నది భారత విదేశాంగ విధానం. కానీ తమ సహనాన్ని చేతగాని తనంగా భావించి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడి హద్దు మీరితే మాత్రం బుద్ధి చెప్పడం కూడా మా విదేశాంగ విధానంలో భాగమే. 1947 లో దేశ విభజన జరిగి పాకిస్థాన్ ఏర్పడినప్పటి నుంచి భారతదేశం మరియు పాకిస్థాన్ మధ్య అనేక యుద్ధాలు మరియు ఘర్షణలు జరిగాయి . ప్రతీసారి భారతదేశానిదే పైచేయి. జమ్ముకశ్మీర్ భారతదేశం లో కలిసేకంటే ముందు పాకిస్తాన్ కొంత భూభాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించింది. అదే పాక్ ఆక్రమిత కాశ్మీర్. ఈ ప్రాంతం ఉగ్రవాద కార్యకలాపాలకు ఆలవాలంగా మారింది.దీనికితోడుగా పాకిస్థాన్ ప్రోద్బలంతో ఉగ్రవాద కార్యకలాపాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 22న, భారత పాలిత కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దాడికి ప్రతీకారంగా నిన్న రాత్రి 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్,ఆక్రమిత కాశ్మీర్ లోని 9 ఉగ్రవాద స్థావరాలపై మెరుపుదాడులు నిర్వహించారు. ఈ దాడిలో 9 స్థావరాలు పూర్తిగా నేలమట్టం అయ్యాయి. అంతేకాకుండా దాదాపు 100 మంది మరణించినట్లు తెలుస్తోంది. పహల్గామ్ దుర్ఘటనలో భారత మహిళ ల సిందూరం చెరిపేసిన దానికి ప్రతీకారం తీర్చుకోవడానికి జరిగిన ఈ దాడితోనైనా పాకిస్థాన్ బుద్ధి తెచ్చుకోవాలి. లేదంటే పాక్ ఆక్రమిత కశ్మీర్ ను భారతదేశంలో కలుపుకోవడం ఖాయం

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** జగద్గిరిగుట్ట లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. వేడుకలలో భాగంగా నిర్వహించిన కళశ యాత్ర మరియు కుంకుమ పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఆర్య వైశ్య సంఘం సభ్యులతో కలిసి పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు అరికెపూడి గాంధీని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, లక్ష్మీ నర్సయ్య , రమేష్ గుప్తా, స్వామి,ప్రవీణ్, శంకర్, నర్సింహా, నరేందర్,ఆర్య వైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కోదండ రామారెడ్డిని అభినందించి, సత్కరించిన కలెక్టర్

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** 2024-25 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో తూర్పుగోదావరి జిల్లాలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో 580 పైగా మార్పులు సాధించిన 22 మంది విద్యార్థులను కలెక్టర్,పలువురు జిల్లా స్థాయి అధికారులు అభినందించారు. తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ అభినందన కార్యక్రమంలో జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 592 మార్కులు సాధించి జిల్లా టాపర్ గా నిలిచిన అనపర్తి శ్రీ రామారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ఉన్నత పాఠశాల విద్యార్థి సత్తి కోదండ రామారెడ్డిని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సత్కరించి అభినందించి సత్కరించారు.22 మంది విద్యార్థులను జిల్లా ఎస్.పి. డి. నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, డిఈవో కె. వాసుదేవ రావు తదితరులు ఉన్నారు. అనపర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# మత్తు పదార్థలకు దూరంగా ఉండాలి



**ఏర్గట్ల, మండలం (తెలుగు వెలుగు ):** నిజామాబాద్ జిల్లాడ్రగ్స్, కల్తీ కల్లును నివారణ కై ప్రతి ఒక్కరు పాటు పడాలని ఏర్గట్ల ఎస్సై బి రాము, టీ ఎస్ ఎన్ ఏ బి ఎస్సై జీవన్ రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై మానస, మండల వైద్యాధికారిని రక్షిత రెడ్డి, అన్నారు. మండల కేంద్రం ఏర్గట్ల లోని రైతు వేదిక భవనంలో జిల్లా సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు ప్రజలకు, యువకులకు డ్రగ్స్, కల్తీ కల్లు వలన జరిగే నష్టం పై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. యువత డ్రగ్గు, కల్తీ కల్లు కు అలావాటు పడొద్దని, వాటి వలన జీవితాలు నాశనం అవుతాయాని,యువత మంచి మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఎస్సై లు, డాక్టర్ తో పాటు ఏ పి వో శ్యామ్, మండల వ్యవసాయధికారి వైష్ణవ్, యువకులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు పేదలకు పారదర్శకంగా అందిస్తాం: ఎమ్మెల్యే జారి ఆదినారాయణ



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అర్హులైన పేదలకు అందిస్తామని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామంలో పేదలకు ఆవాసం కల్పించాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్లకు శంకుస్థాపన కార్యక్రమం ఎమ్మెల్యే చేతుల మీదుగా విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు ఇందిరమ్మ ఇళ్లతోపాటు ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ అన్ని వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా చూడటం తన ప్రాధాన్య లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్ కుమార్, హౌసింగ్ జేఈ జి రాము, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు, లబ్ధిదారులు పాల్గొన్నారు







## నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే జారె

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన చైర్మన్‌గా నియమించిన మల్లేల నరసింహారావు ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం ఆలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్‌తో పాటు పాలకవర్గాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని నూతన చైర్మన్ నరసింహారావు సారధ్యంలో దేవస్థానం మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. మండల స్థాయి ప్రజాప్రతినిధులు దేవాదాయ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తజనసమూహం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

## రామవరం ఉప సర్పంచ్ పదవి పై "పంచాయతీ"



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్వగ్రామం రామవరం "పంచాయతీ" రాజకీయం ఊపందుకుంది.సొంత వార్డు కూడా గెలవలేక పోయిన రామకృష్ణారెడ్డి అంటూ రొమ్ము విరిచిన నేతల పీఠాలు కదిలిపోతున్నాయి.రాజకీయ దిట్ట రామకృష్ణారెడ్డి ముందు నోరెళ్ళబెట్టే సమయం ఆసన్నమైందని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.బిక్కవోలు ఎంపిపి వైసిపి ఇప్పటికే కోల్పోగా ఇప్పుడు రామవరం ఉప సర్పంచ్ పదవికి ఎసరు తప్పడం లేదని స్పష్టం అవుతోంది.కాగా సర్పంచ్ ఇప్పటికే కూటమిలో చేరగా పంచాయతీ పాలకవర్గ సభ్యులు సైతం అదే బాటలో నడడం ఆసక్తి కలిగిస్తుంది.అప్పటి పంచాయతీ ఎన్నికల్లో వైసిపి బలపర్చిన గిరడా గంగాభవాని సర్పంచ్ గా విజయం సాధించి అదే పార్టీలో కొనసాగి గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం సాధించడం సర్పంచ్ బిజెపిలో చేరడంతో రాజకీయం కొత్త మలుపు తిరిగింది.ఇదిలా ఉండగా అధిక శాతం పాలక వర్గ సభ్యులు కృష్ణారెడ్డిని వ్యతిరేకిస్తుండటంతో పంచాయతీ ఉప సర్పంచ్ పదవికి ఎసరు పెట్టే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది.బుధవారం జరిగిన పలు విషయాలు పరిశీలిస్తే ఇట్టే అర్ధమవుతుంది.వివరాల్లోకివెళ్ళితే వైసిపికి చెందిన జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి పై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించి రెవెన్యూ డివిజన్ అధికారి(ఆర్ డి ఓ,రాజమహేంద్రవరం) కార్యాలయంలో 14 మందికి 9 మంది పంచాయతీ పాలకవర్గ సభ్యులు లేఖ అందించడం ఇప్పుడు అంతా చర్చనీయాంశంగా మారింది.2021లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో రామవరం 13 వ వార్డు సభ్యునిగా విజయం సాధించి ఉప సర్పంచ్ పదవికి ఎన్నిక కావడం జరిగింది.కృష్ణారెడ్డి పై అసంతృప్తిగా ఉన్న కొంత మంది పంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా పనిచేస్తూ,విఘాతం కలిగిస్తున్నారంటూ లేఖలో పేర్కొన్నారు.సబ్బెళ్ళ కృష్ణారెడ్డిని అవిశ్వాస తీర్మానం ద్వారా ఉప సర్పంచ్ పదవి నుండి తొలగించాలని లేఖలో కోరారు.

## కీర్తిశేషులుశ్రీ భేరి నరసింహులు యాదవ్ గారి దశదినకర్మ సభలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించిన పరిగి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బేరి రామచందర్ యాదవ్



వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం పూడూరు మండల్ మిట్ట కంకల్ గ్రామం కీర్తిశేషులు శ్రీ బేరి నర్సింలు యాదవ్ గారి దశదినకర్మ పాల్గొన్న పరిగి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే భేరి రామచంద్ర యాదవ్ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కీర్తిశేషులు శ్రీ బేరి నరసింహులు యాదవ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి తెలిపారు. మా అన్న కీర్తిశేషులు శ్రీ భేరి నరసింహులు యాదవ్ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు. వారు ఏ లోకానున్న చల్లగా ఉండేలా దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమారుడు బేరి అనంతయ్య యాదవ్, బేరి వారి కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు గ్రామ పెద్దలు యువజన నాయకులు మహిళా సోదరీమణులు పాల్గొని శ్రద్ధాంజలి తెలియజేశారు మనందరం పుట్టినప్పుడు ఏమి తీసుకురాలేము పోయేటప్పుడు ఏమి తీసుకొని పోలేము ఈ భూమి మీద బతికినన్నాళ్లు మనందరం బంధాలను బద్ధత్వాలకు విలువనిద్దాం. ఇటు భేరి రామచందర్ యాదవ్ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు

## శంకర్ పల్లిలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు





**తెలుగు వెలుగు మే 7:** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి (కన్యకా పరమేశ్వరీ) మాత జయంతి ఉత్సవాలు అత్యంత కమనీయ రమనీయతల మధ్యన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకే స్థానిక హనుమాన్ మందిరంలో ఆర్య వైశ్యులు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వాసవి మాతకు పాలాభిషేకాలు నిర్వహించారు. 9 గంటలకు హనుమాన్ మందిరం నుండి పల్లకిలో వాసవి (కన్యకా పరమేశ్వరి) మాత ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల గుండా ఆటపాటలతో భక్తి పరవశంతో మహిళలు నృత్యాలు , భజనలు చేస్తూ ఇంద్రారెడ్డి చౌరస్తా నుండి హనుమాన్ మందిరం వరకు ఊరేగింపు సాగింది. అనంతరం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ప్రకాష్ గుప్త మాట్లాడుతూ మన హిందూ బంధువులందరూ ఒక తాటిపై నిలవాలి అని అందరూ ఐకమత్యంతో ఉండాలని రాబోవు రోజులలో అత్యంత సుందరంగా అందరి కోరికతో శంకర్ పల్లి లో వాసవి మాత ఆలయాన్ని నిర్మించుకుందామని అన్నారు. పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన మన హిందూ బంధువుల ఆత్మ శాంతి కోసం అందరూ ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ కార్యక్రమం శంకర్ పల్లి మున్సిపల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దండుమోహన్ ,మిరియాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కన్నుల పండుగ సాగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ ఆశయాలు కొనసాగించడమే ఆ మహనీయునికి ఇచ్చే ఘనమైన నివాళి

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 7 తెలుగు వెలుగు** :వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ మహోత్సవము కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కాంస్య విగ్రహ మహోత్సవ కార్యక్రమం అనేది పార్టీలకతీతమైన కార్యక్రమం కాబట్టి ఇక్కడున్న వారందరం రాజకీయాలు కాకుండా అంబేద్కర్ ఆలోచన విధానాలను ఆశయాలను ప్రజలకు తెలియజేసే విధంగా మాట్లాడాలని కోరారు.ఇప్పటికీ మనదేశంలో అన్ని రకాల వివక్షలు మొత్తం నిర్మూలించబడలేదు కేవలం తగ్గాయన్నారు.సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ తన జీవితాంతం కృషి చేశారు, మనం ఆ బాబాసాహెబ్ ఆశయాలు కొనసాగించడమే ఆ మహనీయునికి ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.



## పహల్గామ్ బాధిత మహిళల ప్రతీకారానికి చిహ్నమే ఆపరేషన్ సింధుర్ ...దొడ్ల వెంకటేష్ గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పహల్గామ్ బాధిత మహిళల ప్రతీకారానికి చిహ్నమే ఆపరేషన్ సింధుర్ అని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ పేర్కొన్నారు. గౌడ్పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారతీయులను ఉగ్రవాదులు అతి కిరాతకంగా చంపిన విషయం విదితమే. ఈ దాడిలో కేవలం పురుషులను మాత్రమే చంపి మహిళలకు వారి పసుపుకుంకుమలు దూరం చేసారు. ఈ బాధిత కుటుంబాలకు న్యాయం చేసేందుకు రంగంలోకి దిగిన భారత సైన్యం వారి నుదిటిన ఏ సింధూరాన్నైతే చెరిపేశారని ఉగ్రవాదులు విర్రవీగారో వారి మనుగడనే లేకుండా 'ఆపరేషన్ సింధూర్' పేరుతో భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై మెరుపు దాడులు చేసి విజయవంతంగా ధ్వంసం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హెూటల్ చౌరస్తాలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ డివిజన్ నాయకులతో కలిసి భారత్ మాతాకి జై, పాకిస్తాన్ డౌన్ డౌన్ నినాదాలతో టపాసులు కాల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉగ్రవాదుల కవ్వింపు చర్యలకు చూస్తూ ఊరుకున్నాం, దాడులు చేస్తున్నా సహించాం, కానీ కళ్లెదుటే కట్టుకున్న వాళ్లను కాల్చేసి దిక్కున్నచోట చెప్పుకోమంటే ఎలా ఊరుకుంటాం, ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన ప్రతీ మహిళ ప్రతీకారానికి చిహ్నంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించిన ఇండియన్ ఆర్మీకి జోహార్లు అని అన్నారు. ఉగ్రవాదుల పేహల్గామ్ దాడికి కౌంటర్గా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధుర్ విజయవంతం అయిన సందర్భంగా ఆల్విన్ కాలనీ లో పెద్ద ఎత్తున సంబరాలు చేపట్టాం అని తెలియచేసారు. నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మైనారిటీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జోరుగా ప్రభుత్వ భూములలో ఎర్ర మట్టి దందా

- పగలు రాత్రి అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు
- టిప్పర్,టాక్టర్ ధర 6 నుంచి 8 వేల రూపాయలు విక్రయిస్తు వ్యాపారులు
- ప్రభుత్వ భూములు గుంతలుగా మారి చెడిపోతున్నాయి







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 7 తెలుగు వెలుగు:**వికారాబాద్ మండలంలోని కొటాలగూడ గ్రామంలో గ్రామ రెవెన్యూ సిద్ధలూరు పాగా సర్వే నెంబర్ , 176 ప్రభుత్వ భూమి నుండి మట్టి దందా జోరుగా సాగుతున్న అడిగే నాథుడే కరువయ్యాడు.పగలు,రాత్రి అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదు. వికారాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ భూముల నుంచి మట్టిని అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. జోరుగా ఎర్ర మట్టి దందా సాగుతున్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దానిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మట్టి టాక్టర్ టిప్పర్ ధర 6 వేల నుంచి 8 వేల వరకు విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఆయా గ్రామాల పరిధిలోని రెవెన్యూ పంచాయతీ కార్యదర్శులు మట్టి అక్రమ రవాణా జరుగుతున్న చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుడండంతో ప్రభుత్వ భూములు గుంతలుగా మారి చెడిపోతున్నాయి. మండల శాఖ అధికారులు తమ పరిధిలో జరిగే అభివృద్ధి పనులను, మట్టిని తరలించేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వకున్నా వ్యాపారులు తమ వ్యాపారాన్ని యధేశ్చగా కొనసాగిస్తున్నారు. మండల అధికారులు వెంటనే స్పందించి మట్టి అక్రమ రవాణాను అరికట్టాలని వికారాబాద్ మండలంలోని పెద్ద ఎత్తున మట్టి అక్రమ రవాణా జోరుగా సాగుతున్న అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహారిస్తున్నా గ్రామంలో ఉన్న ప్రజలు కోరుతున్నారు అధికారుల స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూములు కాపాడిన బాధ్యత మన అందరి మీద ఉందని కొట్టలగూడ గ్రామ ప్రజలు తెలిపారు.

# రాజ్యాంగ రూపకర్త డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ 12 అడుగుల భారీ విగ్రహాన్ని ఆవిష్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్








**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 7 తెలుగు వెలుగు :**దేశంలోని కోట్లాది మంది దళిత, గిరిజన, బహుజనులు తలేత్తుకుని బ్రతుకుతున్నారంటే ఆ దైర్యం పేరే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్అన్నారు.వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఎన్నెపల్లి వద్ద చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య లతో కలిసి భారత రత్న, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీంరావ్ అంబేద్కర్ 12 అడుగుల భారీ విగ్రహాన్ని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సభను ఉద్దేశించి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక చరిత్ర కాదు నేటి వాస్తవానికి ప్రతీక అన్నారు.విద్యా, ఉద్యోగాలుదళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబందువు భారతరత్న డాక్టర్ భీం రావు అంబెద్కర్ అన్నారు.వికారాబాద్ పట్టణ ముఖద్వారం ఎన్నేపల్లి చౌరస్తాలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా మన వికారాబాద్ కు ఒక గౌరవం లభించిందని ఆయన పేర్కొన్నారు.విద్యా, ఉద్యోగాలు, రాజకీయ, సామాజిక రంగాలలో తమ వాటాను పొందుతూ, ప్రజాప్రతినిధులు అవుతున్నామంటే అంటే దానికి కారణం అంబేద్కర్ అని పేర్కొన్నారు.తాను పడిన కష్టాలు, తాను అనుభవించిన బాధలను భవిష్యత్తులో తన జాతి పడకూడదని అంబేద్కర్ రిజర్వేషన్లు అనే బ్రహ్మాస్త్రాన్ని మనకు ఇచ్చారని స్పీకర్ తెలిపారు.అంబేద్కర్ సన్మార్గాన్ని చూపించారని, అట్టి దారిలో నడిచి మనం ఉన్నత స్థానాలను అందుకోవాలని స్పీకర్ సూచించారు.పూరి గుడిసెలో, దళిత వాడలలో, గిరిజన గూడేలలో పుట్టిన వారు కూడా దేశ అత్యున్నత పదవులు పొందుతున్నరంటే అంటే దానికి ఏకైక కారణం అంబేద్కర్ అందించిన రిజర్వేషన్లు అనే బ్రహ్మాస్త్రం అన్నారు.నేను శాసనసభ స్పీకర్ అయింది అంటే అంబెద్కర్ కల్పించిన రిజర్వేషన్ల బిక్షనే అన్నారు.అసమానతలు, అస్పృశ్యత సంకెళ్ళను చేదించి భారతదేశమే కాదు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన గొప్ప మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని స్పీకర్ కొనియాడారు.అంబెద్కర్ ఎవరెస్టు శిఖరం లాంటి మేరు నగధీరుడని,అంబేద్కర్ అనేది ఒక పేరు కాదు, అది ఈ దేశ ప్రజల జీవన రేఖ అన్నారు. దళిత, బడుగు బలహీన వర్గాల జీవితాలకు వెలుగును ఇచ్చిన సూర్యుడని స్పీకర్ అన్నారు. అంబెద్కర్ వ్యక్తి గా కాదు ఒక శక్తిగా మనందరి శరీరాలలో ప్రవహిస్తున్నారని ఆయన అన్నారు.భూ ప్రపంచం ఉన్నంత వరకు అంబేద్కర్ పేరు ఉంటుందని, ఈరోజు ఢిల్లీ నుండి గల్లీ వరకు పార్లమెంట్ నుండి గ్రామ పంచాయతీ ల వరకు ప్రజాస్వామ్య పద్దతిలో పరిపాలన సజావుగా జరుగుతున్నది అంటే దానికి కారణం అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగమేనని ఆయన అన్నారు.అంబెద్కర్ ఒక కులానికో, మతానికో సంబంధించిన వారు కాదని వారు ఈ దేశ ప్రజల ఆస్థి అని స్పీకర్ తెలిపారు.తెలంగాణ గడ్డపై ప్రజాప్రభుత్వం ఉన్నంత కాలం దళిత, గిరిజన, బహుజన వర్గాలకు ఏ లోటూ ఉండదని,అంబేద్కర్ ఆలోచనకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన సాగుతుందని అన్నారు.దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని, ఎస్సీ ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ లో 40 వేల 232 కోట్ల రూపాయలను కేటాయించిందని తెలిపారు. దళిత, గిరిజన, బీసీ బిడ్డలకు సంబంధించిన సంక్షేమ హాస్టల్ లో గతంలో ఎప్పుడూ లేని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 200 శాతం కాస్మొటిక్, 40 శాతం మెస్ చార్జీలను పెంచిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనితో పేద దళిత, గిరిజన, బీసీ వర్గాల పిల్లలకు న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు.రాజ్యాంగం కింద మనం ఎలా స్వేచ్ఛగా బతుకున్నామో, బాబా సాహెబ్ అంబెద్కర్ కల్పించిన రిజర్వేషన్లతో మనం ఎలా లబ్ధి పొందుతున్నామో భవిష్యత్తు తరాలకు కూడా తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పీకర్ తెలిపారు.అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో నేటి యువత తమ జీవిత లక్ష్యాలను సాదించి ఉన్నత స్థానాలకు ఎదగాలని స్పీకర్ ఆకాంక్షించారు అంబేద్కర్ ఈ దేశ దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు ఒక కాగడా లాగా వెలుగును పంచుతున్నారని, ఆ వెలుగులో మనం విజయం అనే గమ్యాన్ని అందుకోవాలని అప్పుడే అంబేద్కర్ నిజమైన నివాళులర్పించిన వారమవుతామని స్పీకర్ పేర్కొన్నారు.చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి దిక్సూచి చూపిన మహానుభావుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. అన్ని రంగాల్లో ప్రావిణ్యం కలిగి ఉండడం వల్లనే దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగ రచనకు ఆయన సేవలు తీసుకోవడం జరిగిందనీ తెలిపారు.ప్రభుత్వ చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... బాబా సాహెబ్ అంబేద్కర్ ను యువత స్ఫూర్తిగా తీసుకొని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. మహనీయుల విగ్రహాలను స్థాపించుకుంటున్నామంటే వారి యొక్క త్యాగం, సేవలను ముందు తరాలు తెలుసుకునేందుకు అని ఆయన అన్నారు. మహనీయుల కన్న కళలను నిజం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు తన జీవితకాలం పోరాడిన మహా వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు.అంబేద్కర్ వారసులుగా తమ జీవిత శైలిని మార్చుకుంటూ హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు బాగుండాలనే వారి ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ఏపూరి సోమన్న బృందం ఆలపించిన సామాజిక స్పృహ, ఓటు హక్కు, అక్షరమే ఆయుధంగా మలుచుకొని ఆశయ సాధనకు ముందుకు వెళ్లాలి అనే పాటలు ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి. మాజీ ఎమ్మెల్యే ఆనంద్, ఆర్థిక కమిటీ సభ్యులు రమేష్ మహారాజ్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టిఏ మెంబర్ జాఫర్, దిశ కమిటీ సభ్యులు వడ్ల నందు, విగ్రహ ఆవిష్కరణ కమిటీ సభ్యులు, స్థానిక వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

---

# డాక్టర్ ఎన్ఎస్ హార్డికర్ జయంతి




**యాదాద్రి భువనగిరి జిల్లా మే8:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బుధవారం రోజున సేవాదళ్ స్థాపకులు డాక్టర్ నారాయణ సుబ్బారావు హార్డికర్ 136 జయంతి సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం జరిగింది. మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ సభలో సేవాదళాల్నీ ఏర్పాటు చేసి 1924 జనవరి 1న సేవాదళాన్ని హిందుస్థాన్ సేవాదళ్గా స్థాపించడం జరిగింది. ఇట్టి కార్యాలయం కర్ణాటకలోని ధార్వాడలో ప్రధాన కార్యాలయం ఉండేది. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పర్యవేక్షణలో పనిచేసేది. క్రమేనా 1929 ఆల్ ఇండియా వాలంటరీ బోర్డ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి బోర్డుకు అధ్యక్షులుగా సుభాష్ చంద్రబోస్, జనరల్ సెక్రెటరీగా ఎన్ ఎస్ హార్డికర్, బోర్డు మెంబర్లుగా జవహర్లాల్ నెహ్రూ,అన్సారి, యు రమణ రావు, శివప్రసాద్ గుప్తా, మొదలగువారు పని చేసినారు. తదనంతరం స్వాతంత్ర సమరంలో సేవాదళ్ క్రియాశీలంగా డాక్టర్ నారాయణ సుబ్బారావు కర్ర సాము కత్తి సాము శారీరకంగా దృఢంగా ఉండడానికి అనేక అనేక వ్యాయామములు నేర్పించి బ్రిటిష్నీ ఎదుర్కొనటంకు తరిమికొట్టుటకు క్రియాశీలంగా సేవాదళాన్ని భారత దేశంలో ముందుకు తీసుకుపోవడాన్ని గుర్తు చేశారు మరియు మాజీ ప్రధానిపండిత్ జవహర్లాల్ నెహ్రూ ఎన్ఎస్ ఆర్డికర్ గుజరాత్ రాష్ట్రం నందు అలహాబాద్ క్యాంపు నందు శిక్షణ తీసుకున్నాడు. అనేక కార్యక్రమాలలో క్రియాశీలంగా క్యాంపులు ఏర్పాటు చేసి పార్టీ విధి విధానాలు క్రమశిక్షణ కార్యక్రమాలను దృఢంగా తయారు చేయడంలో ఎన్ ఎస్ హార్డిక్ కి సాటిలేరు. వారి గుర్తింపుని అప్పటి ప్రధానమంత్రి విపి సింగ్ 1989లో డిసెంబర్ 2న పోస్టల్ స్టాంప్ ,రెవెన్యూ టికెట్ ప్రకటించడం జరిగింది. కావున ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ వెన్నుముక లాంటిది. పార్టీని క్రమశిక్షణ రహితంగా ప్రజహితంగా కార్యక్రమాలని ముందుకు తీసుకోవడంలో క్రియాశీలంగా పార్టీకి పనిచేయాలని రాబోయే రోజుల్లో జిల్లా నందు గ్రామ స్థాయి వరకు సేవాదళాల్నీ విస్తరించాలని అని అన్నారు మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసే విధానంలో ప్రతి ఇంటింటికి కూడా రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ విధివిధానాలని ప్రజలకు తెలియజేయుటలో ముందుండాలని అన్నారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే వరకు విశ్రాంతి చెందవద్దని మరియు కార్యక్రమంలో ఎన్ఎస్ హార్డికర్ సేవాదళ్ చేసిన సేవలు మరుపురానివని ఆయన అడుగుజాడలో మేము పని చేయడానికి సన్నాసిద్దులమని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరు నరసింహ, మాజీ కౌన్సిలర్ ఈరపాక నరసింహ, డిసిసి జనరల్ సెక్రెటరీ ఎండి మజార్ ,మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి, ఎండి కౌసర్ శ్రీ, భువనగిరి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకూర్ ప్రకాష్, మరుకుల శ్రీనివాస్, టౌన్ కాంగ్రెస్ నాయకులు జి రమేష్, కాంగ్రెస్ నాయకులు ఇనగండ్ల సుధాకర్, కానుగంటి ప్రేమ్ కుమార్, రవీందర్ రెడ్డి ,ఉమేష్, ఎండి జానీ, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన పేదలు, రేషన్ కార్డులు అప్లై చేసుకోండి

**● టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్**



**రాయచోటి మే 07:-** రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పేదలకు కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తున్నామని అర్హులైన ప్రతి ఒకరు అప్లై చేసుకోవాలని టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అధికారంలోకి వస్తే అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తామని ఆరోజు మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు.ఇచ్చిన మాటప్రకారం ప్రభుత్వం ఏర్పడిన 7నెలలకే అర్హులైన పేదలికి కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుంది అని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడే కాని ఒక కొత్త రేషన్ కార్డు కాని, ఒక కొత్త పింఛన్ కాని మంజూరు చేసిన దాఖలాలు లేవు అన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకుని కార్డులు రాని వారికి కూడా ఈ కూటమి ప్రభుత్వం లో మంజూరు చేస్తాము అని తెలియ చేసారు.కొత్త రేషన్ కార్డులురేపటి(మే 8) నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది అని అన్నారు. సంక్రాంతి కానుకగా అర్హులకు మే నెలలో కొత్త కార్డులు మంజూరు చేస్తామని తెలియచేసారు. గత వైసీపీ ప్రభుత్వంలో, ఉన్న రేషన్ కార్డులపైన జగన్ మోహన్ రెడ్డి ఫోటో వేసి కోట్లాది రూపాయలు ప్రజల సొమ్ము ఖర్చు చేశారని ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వంలో వచ్చే కొత్త కార్డులపై పాలకుల పేరు లేకుండా రాజముద్రతో జారీ చేస్తుంది అని తెలిపారు.

# అన్నమయ్య జిల్లాలో అలజడులు సృష్టించేలా మెసేజ్ ఫార్వర్డ్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు

**● జిల్లా ఎస్పి విద్యాసాగర్ నాయుడు**



**రాయచోటి మే 07:-** పాకిస్తాన్ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఉద్వేషపూరితమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా షేర్ చేసిన, పోస్ట్ చేసిన ఆడియో, వీడియో మెసేజ్ ల రూపంలో గ్రూపుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించిన అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రతి సామాజిక మాధ్యమాల గ్రూపులను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా పోలీసులు, సైబర్ సెల్ పోలీసులతో నిఘా ఉంచామని. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయొద్దని కోరారు. ఏదైనా మెసేజ్ ఫార్వర్డ్ చేసేముందు అది వాస్తవమైనదా కాదా నిర్ధారణ చేసుకున్న పిమ్మట గ్రూపుల్లో షేర్ చేయాలి. అలా కాకుండా మెసేజ్లను ఫార్వర్డ్ చేస్తే గ్రూప్ అడ్మిన్లే బాధ్యత వహించాల్సి ఉంటుంది.అలా కాకుండా పోలీస్ వారి ఆదేశాలను మీరి అవాస్తవమైన, విద్వేషపూరితమైన మెసేజ్లను, ఆడియో, వీడియోలను షేర్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడమని. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# శేర్లింగంపల్లి డిప్యూటీ కమిషనర్‌గా ప్రశాంతి



**శేరిలింగంపల్లి మే 07:-** డిప్యూటీ కమీషనర్‌గా నియమితులైన శుభ సందర్భంగా ప్రశాంతి ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై డిప్యూటీ కమిషనర్ తో చర్చించడం జరిగింది.పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని అని కోరారు.అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరారు.

# ప్రతి కార్మికుడు చట్టాలపై అవగాహనలు కలిగి ఉండాలి: జూనియర్ సివిల్ జడ్జి జోష్ణ దేవి

**● అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వారోత్సవాలు ముగింపు**

**పత్తికొండ మే 07:-** నేటి సమాజంలో ప్రతి కార్మికుడు కార్మిక చట్టాలపై అవగాహనలు కలిగి ఉండాలని పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జోష్ణ దేవి అన్నారు. బుధవారం పత్తికొండ గ్రామపంచాయతీలో జాతీయ కార్మిక దినోత్సవం వారోత్సవాలు ముగింపు సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి చట్టాలపై అవగాహన కల్పించారు. ఉద్యోగ భద్రత, పని కి తగ్గ వేతనం, పనిగంటలు, కార్మికులకు అందే సదుపాయాలు ,అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మధుబాబు, ప్యానెల్ లాయర్లు నగేష్, సూరజ్ నబి, ఈఓ నరసింహులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి మే 07:-** విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని,ఇందులో భాగంగా వారి అభివృద్ధికి అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్ ఆవరణలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో... పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంలో చెన్నై యాక్సెస్ హెల్త్ కేర్ ఫ్రీడం ట్రస్ట్ వారి సహకారంతో 150 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.50లక్షల విలువైన కృత్రిమ కాళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్, జేసి ఆదర్శ్ రాజేంద్రన్ విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ కాళ్ళను పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ తోడ్పాటును అందిపుచ్చుకొని విభిన్న ప్రతిభావంతులు అభివృద్ధి చెందాలన్నారు. జిల్లాలోని 150 మంది కాళ్లు కోల్పోయిన విభిన్న ప్రతిభావంతులకు సంబంధించి ఈ ఏడాది మార్చి మొదటి వారంలో కృత్రిమ కాళ్ళ కొరకు



కొలతలు తీసుకోవడం జరిగిందన్నారు. అతి తక్కువ కాలంలోనే వీరందరికీ చెన్నైకి చెందిన యాక్సిస్ హెల్త్ కేర్ ఫ్రీడం ట్రస్ట్ ఆర్థిక సహకారంతో నేడు రూ.50 లక్షలు విలువైన ఆధునిక కృత్రిమ కాళ్ళు అమర్చడం జరిగిందన్నారు. మన జిల్లా వారు ఇంత మంది లబ్ధి పొందడం ఎంతో సంతోషకరం. వీరి జీవితాల్లో మార్పు తీసుకురావడం గొప్ప విషయం' అన్నారు. ఇందుకు కృషి చేసిన విభిన్న ప్రతిభావంతుల శాఖ మరియు చెన్నై యాక్సెస్ హెల్త్ కేర్ ఫ్రీడం ట్రస్ట్ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ సేవా కార్యక్రమం నిరాడంబరంగా ఎంతో ప్రభావవంతంగా జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తి, సహకారంతో భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు జరగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో చెన్నై యాక్సెస్ హెల్త్ కేర్ ఫ్రీడం ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ సుందర్ మాట్లాడుతూ... , తమ ట్రస్ట్ తరఫున ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉండటం గర్వంగా ఉంది. మరిన్ని సహాయ కార్యక్రమాలకు తాము సిద్ధంగా ఉన్నాం' అని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావం తులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఆర్.వి.క్రిష్ణ కిషోర్, వారి సిబ్బంది, చెన్నై యాక్సెస్ హెల్త్ కేర్ ఫ్రీడం ట్రస్ట్ ప్రతినిధులు, విభిన్న ప్రతిభావంతులు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు


**● జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు**

**రాయచోటి మే 07:-** నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు అన్నారు ఆయన అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల లేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 1897 జులై 4న విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో జన్మించారు. అయితే పెరిగింది మాత్రం పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో. రామరాజు తండ్రి వెంకట రామరాజు, తల్లి సూర్యనారాయణమ్మ. 9వ తరగతి వరకు చదివిన అల్లూరి. సంస్కృతం, జోతిష్యశాస్త్రం, జాతక శాస్త్రం, విలువిద్య, గుర్రపు స్వారీలో ప్రావీణ్యం పొందారు. 1917లో విశాఖపట్నం జిల్లా క్రిష్ణదేవీపేట ద్వారా మన్యంలోకి అడుగుపెట్టారు. మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను పురిగొల్పారు. సీతారామరాజు ప్రధాన అనుచరుడు, సేనాని గాం గంటందొర. ఈయనది నడింపాలెం గ్రామం.గంటందొర, మిగిలిన అనుచరుల సాయంతో బ్రిటిష్ అధికారులపై విప్లవానికి అల్లూరి తెరతీశారు. 1922 ఆగస్టు 22న చింతపల్లి బ్రిటిష్ పోలీస్ స్టేషన్‌పై తొలిసారి దాడి చేశారు. 23వ తేదీన క్రిష్ణదేవీపేట బ్రిటిష్ పోలీస్ స్టేషన్, 24న తూర్పుగోదావరి జిల్లా రాజవొమ్మంగి బ్రిటిష్ పోలీస్ స్టేషన్‌పై దాడిచేశారు. ఈ మూడు స్టేషన్లపై దాడి ద్వారా భారీగా ఆయుధాలను సేకరించుకొని విప్లవం ప్రారంభించారు. ఆయన గెరిల్లా యుద్ధ తంత్రకళను ఉపయోగించి బ్రిటీష్



సైన్యానికి ముచ్చెమటలు పట్టించారు. స్థానికులు ఆయనను 'మన్యం వీరుడు' అని పిలుచుకునేవారు. ఇక అక్కడి నుంచి వరసపెట్టి పోలీస్ స్టేషన్లపై దాడులు చేస్తూ బ్రిటిష్ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు అల్లూరి. ఈ విప్లవాన్ని ఎలాగైనా అణచివేయాలని నిర్ణయించుకున్న బ్రిటిష్ ప్రభుత్వం.. మన్యంలో ముమ్మర చర్యలు చేపట్టి చాలా మంది రాజు అనుచరులను చంపేసింది.బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను కాల్చుకు తినడం మొదలుపెట్టింది. బ్రిటీష్ ప్రభుత్వం ప్రజలను పెడుతున్న కష్టాలను చూడలేని రాజు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డారు. 1924 మే 7న విశాఖపట్నం జిల్లా మంప గ్రామానికి సమీపాన రాజు స్వయంగా లొంగిపోయారు. సీతారామరాజుపై పగతో రగిలిపోతున్న బ్రిటిష్ అధికారులు ఆయన్ని చింతచెట్టుకు కట్టి కాల్చిచంపారు. మే 8న రాజు అనుచరులు ఆయన భౌతికకాయాన్ని క్రిష్ణదేవీపేటకు తీసుకువచ్చి తాండవనది పక్కన దహన క్రియలు జరిపారు. సీతారామరాజు ఆశించి కలలుగన్న స్వాతంత్ర్యం. ఆయన ఆత్మత్యాగం చేసిన 28 సంవత్సరాలకు ఆగస్టు 15, 1947న భారత ప్రజలకు లభించింది.భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కనుకులేకుండా చేసిన సీతారామరాజు. తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశారు. 1924 మే 7న శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయారు. నేడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన మహనీయుడు, భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు, బ్రిటీషు వారితో అలుపెరగని పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు నేడు భౌతికంగా మన మధ్యలేనప్పటికీ స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చూపిన తెగువ, పట్టుదల ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు పేర్కొన్నారు. అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి ఏఆర్ డిఎస్పీ. యం.శ్రీనివాసులు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శంకరమల్లయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు పి.రాజారమేష్, కె. రాజారెడ్డి, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాఘవరెడ్డి. రిజర్వ్ ఇన్స్పెక్టర్ యం. పెద్దయ్య, ఇతర పోలీసు అధికారులు, డీపీఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు, హెూంగార్డులు పాల్గొన్నారు.

# సుగవాసి పాలకొండ్రాయుడు మృతి రాష్ట్రానికి, పార్టీకి తీరని లోటు





**● జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**

**రాయచోటి మే 07:-** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు మృతిచెందడం పార్టీకి తీరని లోటని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని దివంగత మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు భౌతిక కాయానికి మంత్రులు పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ సుగవాసి పాలకొండ్రాయుడు మృతి చెందడంతో రాష్ట్రం ఒక గొప్ప నాయకున్ని కోల్పోయిందన్నారు. వారి మరణం రాష్ట్రానికి టిడిపికి తీరని లోటని సుగువాసి పాలకొండ్రాయుడు గత నాలుగు శతాబ్దాలుగా తన రాజకీయ జీవితం ప్రజలకు అంకితం చేసి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ఒక గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన మరణం చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ సుగవాసి పాలకొండ్రాయుడు ఎంపీగా ఎమ్మెల్యేగా పార్టీకి అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఆయన మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నానన్నారు. భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు పాలకొండ్రాయుడు భౌతిక కాయాన్ని సందర్శించి ఘన నివాళు లర్పించడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... సుగవాసి పాలకొండ్రాయుడు మరణం రాష్ట్రానికే కాదు టిడిపికి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నానన్నారు. సుగువాసి పాలకొండ్రాయుడు గతంలో బీసీల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేయడం జరిగిందన్నారు. ఆయన మరణించినప్పటికీ ఎల్లవేళలా మా గుండెల్లో ఉంటారన్నారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా టిడిపి పార్టీ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు టిడిపి ఇన్చార్జి చల్లా బాబు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం

● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉషశ్రీ



**రాయచోటి మే 07:-** జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా ఆపాలి. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం. చేసిన వారు, చేయించుకున్న వారు, ప్రోత్సహించిన వారు చట్ట ప్రకారం శిక్షార్హులు అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉషశ్రీ తెలిపారు. బుధవారం స్థానిక డిఎంహెచ్ఓ కార్యాలయంలోని తన ఛాంబర్లో డీఎంహెచ్ఓ అధ్యక్షతన జిల్లా అడ్వైజరి కమిటీ పిసిపిఎన్డిటి ఆక్ట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఆడపిల్లల నిష్పత్తిని మెరుగుపరచడానికి పిసిపిఎన్డిటి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఇందుకు సంబంధించి అన్ని శాఖల వారు సహాయ సహకారాలను అందించాలని కోరారు. నిబంధనలు అతిక్రమించిన ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో డిప్యూటీ డెమో దేవసిరోమని మాట్లాడుతూ... లింగ నిర్ధారణ నిషేధ చట్టం, భేటీ బచావో బేటి పడావో, సేవ్ ద గర్ల్ చైల్డ్ మొదలగు కార్యక్రమాలపై వైద్య సిబ్బందితోపాటు 'స్వచ్ఛంద సంస్థలు' కూడా అవగాహన కార్యక్రమాలను ఎక్కువగా నిర్వహించాలని కోరారు. లింగ నిర్ధారణ చేసే ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లను కనిపెట్టేందుకు చేపట్టే డెకాయ్ ఆపరేషన్లు నిర్వహణకు పోలీస్ శాఖ, స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శైలజ, Dr రియాజ్ బేగ్, డాక్టర్ విష్ణు, డాక్టర్ శివప్రతాప్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్, సిఐ మల్లయ్య, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వినోద్, లీగల్ ఎక్స్పర్ట్ నాగేశ్వరరావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నాగేశ్వరరావు, చెన్నారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్లు బలరామరాజు, ఉష, సుగుణ, సిహెచ్ఓ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తిప్పన్న వీర గరుడు చేసిన సేవలు చిరస్మరణీయమైనవి: ఏపీ రాష్ట్ర పూర్వ చీఫ్ సెక్రటరీ చెల్లప్ప



**కడప మే 07:-** పేద, అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వ ఉపాధ్యాయుడు తిప్పన వీర గురుడు చేసిన సేవలు చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ చీఫ్ సెక్రటరీ చెల్లప్ప, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డిలు కొనియాడారు. కడప నగరంలో ఏర్పాటు చేసిన తిప్పన వీరగురుడు విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయుడిగా తిప్పన వీర గురుడు సేవలు ప్రశంసనీయమన్నారు. 45 సంవత్సరాల కిందట మరణించిన ఆయన కడపలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. అంతేకాకుండా పేద వర్గాలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ జనచైతన్య సమగ్రాభివృద్ధి సంఘాన్ని స్థాపించి ప్రతి ఒక్కరి ప్రశంసలు పొందారన్నారు. పేదలు, అణగారిన వర్గాలుగా ఉన్న అగ్రకులస్తులను బీసీ వర్గాల జాబితాలో చేర్చేందుకు ఆయన చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఇంటర్మీడియేట్లో అధిక మార్కులు స్యాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ క్యాష్ అవార్డులు,మెడల్స్ అందించడం మరింత హర్షణీయమన్నారు. విద్యాభివృద్ధికి వీరగురుడు ఫౌండేషన్, జనచైతన్య సమగ్రాభివృద్ధి అందిస్తున్న తోడ్పాటు ప్రశంసనీయమన్నారు. ఇదే సందర్భంలో వీర గురుడు ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవశ్యకత మనందరిపై ఉందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో తిప్పన వీర గురుడు కుటుంబ సభ్యులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# శ్రీ వినాయక టిఫిన్స్ నాణ్యమైన రుచుల చిరునామా

**కడప మే 07:-** కడప నగరంలో టిఫిన్ మజిలీగా కొత్తగా "శ్రీ వినాయక టిఫిన్స్" ప్రారంభమైంది. చిన్నచౌకు పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో, ముత్తరాసుపల్లి హెూటల్ నిర్వాహకులు విప్పర్ల నాగేంద్ర పవన్ కుమార్ లు మాట్లాడుతూ స్వచ్ఛత, నాణ్యత సరసమైన ధరలతో మంచి టిఫిన్ సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మన్యం చలపతిరావు కార్పొరేటర్ నాగేంద్ర మాట్లాడుతూ హెూటల్‌లో ఇడ్లీ, పూరీ, వడ, డోసె వంటివి సహా మసాలా, కారం, ఆమ్లెట్, ఎగ్ డబుల్, చికెన్ డోసె వంటి ప్రత్యేక రుచులు శ్రీ వినాయక టిఫిన్ లో లభించడం చాలా ఆనందదాయమన్నారు. ఆదివారం ప్రత్యేకంగా చికెన్ మటన్ ఐటమ్స్ అందుబాటులో ఉంటాయి. మధ్యాహ్నం సమయంలో నాన్‌వెజ్ భోజనం కూడా లభించనుంది ం మటన్ రోస్ట్, ఫ్రై, చికెన్ ఫ్రై, ఫిష్ వంటి ఐటమ్స్‌తో టిఫిన్ సెంటర్ మాత్రమే కాదు, క్యాటరింగ్ సేవలు కూడా అందిస్తోంది. కడప చుట్టుపక్కల 20 కిలోమీటర్ల పరిధిలో క్యాటరింగ్ అందుబాటులో ఉంది. టిఫిన్‌తో పాటు భోజనాలకూ క్యాటరింగ్ పాల్గొన్నారు వెంకటేశ్వర్లు మధు తిరుపతి నాయుడు బంధువులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రజా నాయకుడు పాలకొండ్రాయుడు

● మాజీ ఎంఎల్ఏ వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి మే 07:-** ప్రజానాయకుడు సుగవాసి పాలకొండ్రాయుడు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం పాలకొండ్రాయుడు పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుమారులు సుగవాసి బాల సుబ్రమణ్యం, సుగవాసి ప్రసాద్ బాబులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పాలకొండ్రాయుడు రాజకీయ జీవితంలో ప్రత్యేక ముద్ర వేసుకున్నారన్నారు. నాలుగు పర్యాయాలు ఎం ఎల్ ఏ గా ,ఒక పర్యాయం ఎంపీగా పనిచేసిన పాలకొండ్రాయుడు మృతి నియోజక వర్గానికి తీరనిలోటన్నారు. నిరంతరం ప్రజాశ్రేయస్సుకే పాటుపడ్డారని, ప్రజల హృదయాలలో శాశ్వితంగా నిలిచారన్నారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, కౌన్సిలర్లుకొలిమి చాన్ బాష, ఫయాజ్ అహమ్మద్, సుగవాసి శ్యామ్, జానం రవీంద్ర యాదవ్, అష్రఫ్,సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సాదక్ అలీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్తబ్రేజ్ ఖాన్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధివిజయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల భద్రత కోసం మాక్ డ్రిల్



**రాయచోటి, మే 07:** జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, బుధవారం గాలివీడు మండలం, తూముకుంట గ్రామం లోని టాటా పవర్ రెన్యవబుల్ ఎనర్జీ లిమిటెడ్ (సోలార్ కంపెనీ) లో పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు.మాక్ డ్రిల్ నిర్వహించిన అనంతరం ఎస్పీ ప్రజలకు ముఖ్యమైన సందేశం ఇచ్చారు. ప్రజల భద్రత మరియు అప్రమత్తత కోసమే ఈ మాక్ డ్రిల్ నిర్వహించామని ఆయన తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎలా స్పందించాలో ప్రజలకు అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారుప్రజలు భయపడాల్సిన అవసరం లేదు. ఇది కేవలం శిక్షణ కార్యక్రమం మాత్రమే.అలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ఎలా ప్రవర్తించాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం.ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి మరియు తమ చుట్టూ ఏం జరుగుతుందో గమనిస్తూ ఉండాలి.అనుమానాస్పదంగా ఏమైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలి.ప్రజలందరూ బాధ్యతగా మెలిగి, తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి మాక్ డ్రిల్స్ మరిన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ప్రజల యొక్క భద్రత మరియు శ్రేయస్సు కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సోలార్ కంపెనీ మేనేజర్ రవీంద్ర జోషి, రాయచోటి ఆర్డిఓ ఏ శ్రీనివాస్, గాలివీడు ఎమ్మార్వో శ్రీమతి భాగ్యలత, లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ. కొండారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కె.రాజారెడ్డి, గాలివీడు ఎస్ఐ రామకృష్ణ, లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ రవీంద్ర, లక్కిరెడ్డిపల్లి సర్కిల్ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు, ఫైర్ అధికారులు సిబ్బంది, మెడికల్ సిబ్బంది. సోలార్ కంపెనీ సిబ్బంది. హెూంగార్డులు పాల్గొన్నారు

# కొండా రెడ్డి బురుజు వద్ద మాక్ డ్రిల్

● విపత్కర పరిస్థితుల్లో బయటపడేదెలా అన్న అంశంపై అవగాహన

**కర్నూలు మే 07: –** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహణ కర్నూలు కొండారెడ్డి బురుజు దగ్గర చేపట్టారు. బుధవారం సాయంకాలం జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా సూచనల మేరకు 4 గంటలకు కర్నూలు కొండారెడ్డి బురుజు దగ్గర అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ ను అధికారులు నిర్వహించారు.మినిస్ట్రీ ఆఫ్ హెూమ్ అఫ్ఫైర్స్ ద్వారా జారీ చేసిన ఎస్ ఓ పీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) ప్రకారం మాక్ డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ చేసే ముందు ప్రజలు భయాందోళనలకు గురి కాకుండా ముందుగా వారికి సమాచారం అందించారు.ముందుగా కొండారెడ్డి బురుజు పరిసరాలు అనౌన్స్మెంట్ ద్వారా ప్రజలకు వివరించి సైరన్ మోగిన వెంటనే ప్రజలు సురక్షిత ప్రదేశంలోకి వెళ్లే విధంగా సూచనలు ఇచ్చి చైతన్య పరిచారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రక్క దేశంతో ఉన్న ఉద్రిక్తల నేపథ్యంలో అత్యవసర పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ప్రాణాలను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా , ప్రభుత్వం ఆదేశాలు పాటించవలసిందిగా సూచించారు.ఈ పరిస్థితులలో చేపట్టవలసిన చర్యలను డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ అనుపమ ,అర్బన్ తహసిల్దార్ వెంకటలక్ష్మి పాల్గొని పలు సూచనలు చేశారు.కర్నూలు పట్టణ 1% డ%2 సిఐ లు రామయ్య నాయుడు , రాజారావు , ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ లు ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించారు మరియు బందోబస్తు చర్యలు చేపట్టారు.ఈ మాక్ డ్రిల్ కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు , ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ బాలరాజు (నంద్యాల ), డి పి ఎం అనుపమ, ఏపీ ఎస్ డి ఆర్ ఫ్ డీఎస్పీ సుధాకర్ రెడ్డి వారి సిబ్బంది, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, కర్నూలు అర్బన్ తాసిల్దార్ వెంకటలక్ష్మి , కర్నూలు పట్టణ 1%డ%2 సిఐ లు రామానాయుడు , రాజారావు , ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్, ఎన్సిసి క్యాడేట్లు, ఆరోగ్యశాఖ సిబ్బంది , సచివాలయల సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రజల మన్నన్నలు పొందిన వ్యక్తి సుగవాసి పాలకొండ్రాయుడు

- సిపిఐ (ఎంల్ )న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా నాయకుడు ఎం.అంకన్న

**రాయచోటి మే 07:-** దాదాపు 5 దశాబ్దాల పాటు రాజకీయ ప్రయాణం చేసిన మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత సుగవాసి పాలకొండ్రాయుడు పార్థివ దేహానికి అన్నమయ్య జిల్లా రాయచోటిలో సిపిఐ (ఎంల్ )న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా నాయకుడు ఎం.అంకన్న నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మన్నన్నలు పొందిన వ్యక్తి సుగవాసి పాలకొండ్రాయుడు అని బడుగు బలహీన వర్గాలకు శాశ్వత ముద్ర వేసిన మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, టిడిపి సీనియర్ నేత సుగవాసి పాలకొండ్రాయుడి మరణం రాయచోటి నియోజవర్గం ప్రజలకు తీరని లోటుని, రాయచోటిలో డిగ్రీ చదువుకున్న రోజుల నుండి సన్నిహిత సంబంధం ఉన్న వ్యక్తి సుగవాసి పాలకొండ్రాయుడు ని నెమరు వేసుకున్నారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి



**పత్తికొండ మే 07:-** పత్తికొండ కొత్తపేటలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం అమ్మవారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్యులు ఆలయం చేరుకొని అమ్మవారికి కుంకుమార్చన, లక్షపూల అర్చన, అభిషేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆర్యవైశ్య సంఘం పెద్దలు డాక్టర్ సుబ్రహ్మణ్యం అమ్మవారి పతాకాన్ని ఆవిష్కరించారు. సాయంత్రం అమ్మవారిని గ్రామోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఈర్లదిన్నె రమేష్ బాబు, కోశాధికారి మసూది నాగరాజు, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, లక్ష్మణ స్వామి, దారా పవన్, మహిళా మండలి నాయకురాలు ఈర్లదిన్నె మమత, చిట్టెం భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధాలు ఇచ్చి పాకిస్తాన్‌కు పంపండి

- క్షణాల్లో ఉగ్రవాదాన్ని ప్రాణాలిచ్చైనా నాశనం చేస్తాం: సయ్యద్ గౌస్ పీర్



**కడప టౌన్ మే 07 :-** కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్ ఈ రోజు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ పాకిస్తాన్ పిఓకే ఉగ్రవాద ట్రైనింగ్ స్థావరాలపై భారత్ వైమానిక దళాలు చేసిన దాడిని ప్రశంసించారు. ఉగ్రవాదాన్ని తుడా ముట్టించేంత వరకు భారత్ వెనుకడుగు వేయరాదని కోరుకున్నారు. పెహల్గం లో అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులను తగిన సమాధానం చెప్పినందుకు భారత్ ఆర్మీ కి ధన్యవాదాలు తెలిపారు అంతటితో ఆగకుండా భారతీయులైన మాకు ఆయుధాలు ఇచ్చి పాకిస్తాన్ కు పంపండి ప్రాణాలు అర్పించి అయినా ఉగ్రవాదులను నాశనం చేస్తామని ఆవేశంగా తెలిపారు. 'ఆపరేషన్ సింధూర్' కు తాను మద్దతు తెలుపుతున్నాను అన్నారు. శాంతికాముకులు అయిన భారతీయులు చేతగాని వాళ్లు అని అనుకున్నారో మీ గొయ్యి మీరే తీసుకున్నట్లు అంటూ పాకిస్తాన్ కు కూడా వార్నింగ్ ఇచ్చారు.

# వైభవంగా వాసవీ మాత జయంతి



**ప్రొద్దుటూరు మే 07:-** స్థానిక మెయిన్ బజార్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో బుధవారం ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు మహాప్రాకార ప్రదక్షిణం, తదుపరి చండీహెూమం, పంచామృతాభిషేకం, సహస్ర నామ కుంకుమార్చన, 12 గంటలకు పూర్ణాహుతి జరుగుతుందని వివరించారు. తదుపరి సాయత్రం 7 గంటలకు 102 మంది ఆర్యవైశ్య సుహాసినులచే శ్రీవాసవిమాతకు లక్ష కుంకుమార్చన జరుగుతుందని తెలిపారు. కావున భక్తాదులందరూ ఈ పూజా కార్యక్రమ ములలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీ వాసవిమాత అనుగ్రహము పొందవలసినదిగా కోరారు.



# పాకిస్తాన్ ఉగ్రవాదులు.. తస్మాత్ జాగ్రత్త

**కడప రూరల్ మే 07:-** ఎల్లప్పుడు శాంతిని కోరుకునే మన దేశంలో అమాయకపు ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులపై ధీటుగా సమాధానం చెప్పిన భారత సైన్యానికి ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కడప జిల్లా 30 వ ఆంధ్ర బెటాలియన్ ఎన్ సీసీ మాజీ అధికారి, జిల్లా మేధావి సమాఖ్య అధ్యక్షుడు వివేకానంద రెడ్డి, ధన్యవాదాలు తెలిపారు. పర్యాటక ప్రదేశం పహల్గంలో ఉగ్రదాడి తర్వాత భారత సైన్యం చాకచక్యంగా వ్యవహరించి ఉగ్రస్థావరాలపై దాడులు చేసి ఉగ్రవాదులను హతమార్చడం హర్షణీయమన్నారు. ఇప్పటికైనా గుణపాఠం నేర్చుకోకుండా పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు పాల్పడితే భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడు కూడా వారికి తగిన గుణపాఠం నేర్పించడానికి సంసిద్ధతతో ఉన్నారన్నారు. ఈ విషయాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం గ్రహించాలని, ఎప్పటికీ శాంతియుతంగా ఉండాలని భారత దేశం కోరుకుందన్నారు. ఇరు దేశాల్లోని ప్రజలు కలిసిమెలిసి శాంతియుతంగా ఉందామా లేదా అని నిర్ణయించుకోవాల్సింది పాకిస్తాన్ ప్రభుత్వమే అని జిల్లా మేధావి సమాఖ్య అధ్యక్షుడు వివేకానంద రెడ్డి వక్కాణించి తెలియజేశారు. అవసరమైతే దేశంలోని ప్రతి పౌరుడు పాకిస్తాన్ పై యుద్ధానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

## డిఎడబ్ల్యూ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరద



**ప్రొద్దుటూరు మే 07:-** స్థానిక కొర్రపాడు రోడ్డులోని దేవరశెట్టి ఆదిలక్ష్మమ్మ జూనియర్ మరియు డిగ్రీ మహిళా కళాశాల నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, యువ నాయకులు బచ్చల వీరప్రతాప్ పాల్గొన్నారు. యాజమాన్యం డివిసి శంభునాథ్ వారి సోదరులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో యాజమాన్యానికి వారు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బద్వేలు శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి మాజీ సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మారుతి ప్రసాద్ రెడ్డి, టిడిపి నాయకులు నంద్యాల హనుమంత రెడ్డి, కుమార్ రెడ్డి, ధనియాల రాఘవరెడ్డి, పొలిమేర నవీన్ కుమార్ రెడ్డి, ప్రముఖులు వల్లంకొండు మనోహర్, చందు, ఆరవేటి నాగరాజు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కీ డాక్టరేట్

### - లోడ్ బాలెన్సింగ్ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్ పైన పరిశోధన

**వేంపల్లె మే 07:-** ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న కేతినేని వినోద్ కుమార్ కీ డాక్టరేట్ లభించింది. లోడ్ బాలెన్సింగ్ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్ పైన ఆయన పరిశోధన చేశారు. దీంతో చెన్నై లోని వెల్స్ యూనివర్సిటీ ఈనెల 5న పిహెచ్ డి పట్టా పొందారు. ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవి కుమార్ లు అభినందించారు.



# వేంపల్లెలో ఘనంగా వాసవి మాత జయంతి



**వేంపల్లి మే 07:-** వేంపల్లెలోని 121 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో బుధవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి జయంతి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం ఆలయంలో వాసవి మాతకు ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో మంగళ వాయిద్యాల నడుమ వేద మంత్రోచ్చారణతో పంచామృతాభిషేకం, కుంకుమార్చన, నైవేద్యం, మంత్రపుష్పం, మహా మంగళహారతి, తదితర విశేష పూజలు నిర్వహించామన్నారు. అలాగే మూలవిరాట్ అమ్మవారికి తామర గింజలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో లక్షకుంకుమార్చన, లలితా సహస్రనామ స్తోత్రాలు, వాసవి నామ అష్టోత్తర నామవలి పటించారు. మహిళలు అమ్మవారిని పల్లకిపై కూర్చబెట్టి ఆలయంలో ప్రాకారోత్సవం నిర్వహించారు. సాయంత్రం వాసవి మాతకు సహస్ర దీపాలంకరణ, ఊంజల సేవ పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శాశ్వత ఉభయదారులచే పూజా కార్యాక్రమాలు, అల్పాహారం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేంపల్లె మండల తహశీల్దార్ హరినాథ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా, ఆర్యవైశ్య మహిళా మండలి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శేష వాహనంపై దర్శనమిచ్చిన అగస్త్యేశ్వర స్వామి



**ప్రొద్దుటూరు మే 07:-** పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో నవాహ్నిక దీక్షతో అనగా తొమ్మిది రోజుల దీక్షతో జరుగుతున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు స్వామి, అమ్మవార్లకు శేష వాహన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు అమ్మవారికి ప్రత్యేక పూజలు, గవ్యాంతర పూజలు, మండప పూజలు, దీక్షా హోమాలు, గ్రామ బలిహరణ, సాయంత్రం మండప పూజలు, దీక్షాహోమం, గ్రామ బలిహరణ, ఉత్సవ మూర్తులు పురవీధులలో శేష వాహనంపై గ్రామోత్సవం, శ్రీ నటరాజ కళాక్షేత్రం వారిచే 40 మంది చిన్నారులచే కూచిపూడి మరియు శాస్త్రీయ నృత్య ప్రదర్శన నాట్య విశారద పి. మొహియద్దీన్ ఖాన్ వారిచే కార్యక్రమాలు చాలా ఘనంగా జరిగాయి. వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి వారిని అమ్మవారి దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈ.ఓ. కే.రామచంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యులు, అర్చక స్వాములు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యం

- పదిలో టాపర్‌గా నిలిచిన విధ్యార్థి జస్వంత్ రెడ్డి
- కలెక్టర్, ఎస్పీ, డిఇఓ లచే ప్రశంస పత్రం



**వేంపల్లె మే 07:-** విధ్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్న, పెద్దల పట్ల వినయ విధేయత చూపాలన్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని వేంపల్లె మండల విద్యాశాఖ అధికారులు బేబి, స్టాలిన్ ఐజాక్ లు వెల్లడించారు. ఇటీవల విడుదల్కైన పదోతరగతి పరీక్షల ఫలితాల్లో మండలంలోని రామిరెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి రుద్ర.గంగా జస్వంత్ రెడ్డి 592 మార్కులతో టాపర్ గా నిలిచాడు. టాప్ టెన్ విద్యారత్నాల్లో ఐదో స్థానం సంపాదించి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ అశోక్ కుమార్, విద్యాశాఖాధికారి షంషుద్దీన్ ల చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా స్థానిక ఎంఇఓలు బేబి, స్టాలిన్ ఐజాక్ లు ఆ విధ్యార్థిని అభినందించారు. అలాగే హెచ్ ఎం నాగ ఆంజనేయులను కృతజ్ఞత తెలిపి, అభినందించారు. భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబరచి మండలానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ఎదైనా సాధించగలమని, ఆ విద్యార్థి ప్రతిభే అందుకు నిదర్శనం అన్నారు. చదువులతో తమ భవిష్యత్ ని మైరుగ్గా రూపొందించవచ్చని, తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్ చొరవతో పైప్లైన్ మరమ్మత్తు



**వేంపల్లె మే 07:-** స్థానిక చింతలమడుగుపల్లి క్రాస్ రోడ్డు వద్ద పైప్లైన్ పగిలి మంచినీరు, మురికి నీరు కలుషితం అవుతుందని ఆ ప్రాంత ప్రజలు సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన వెంటనే పులివెందుల నుంచి కంప్రెసర్ తెప్పించి మరమ్మత్తు చేయించారు. అందుకు ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లిన వార్డు సభ్యుడు సునిల్ ని ప్రజలు అభినందించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నజీరుల్లా షా కోరిక మేరకే దర్గా, షాదీఖానా ఏర్పాటు

- నజీరుల్లా షా దర్గా మఠం కమిటీ సెక్రటరీ దాదాపీర్



**ప్రొద్దుటూరు మే 07:-** నజీరుల్లా షా కోరిక మేరకే దర్గా, షాదీఖానా ఏర్పాటుచేశామని నజీరుల్లా షా దర్గా మఠం కమిటీ సెక్రటరీ దాదాపీర్ తెలిపారు. బుధవారం స్థానిక మైదుకూరు రోడ్డు లోని నజీరుల్లా షా షాదీఖానా లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1944 లో సాహెబ్ వీలునామా వ్రాశారని, స్వతహాగా కమిటీ ఏర్పాటు చేసి కుమారులను శిష్యులను కమిటీ లో చేర్చి ఆస్తి విక్రయం చేయకూడదని తెలిపి ఉన్నారని, కుమారులకు కూతురు లకు ఆస్తి తో ఎటువంటి సంబంధం లేదని 1976 లో రిజిస్టర్ చేశారని, ఆయన కోరిక మేరకు ఇక్కడ మస్జిద్ ఏర్పాటు చేశామని, షాదీఖానా నిర్మించామని వివరించారు. షాదీఖానా నిర్మాణానికి ముక్తియార్ దాదాపు 30 లక్షల విరాళం ఇచ్చారని, 1945 లో దొంగ డాక్యుమెంట్లు తయారు చేసి క్లెయిమ్ చేశారని, హైకోర్టు కూడా ఫోర్జరీ డాక్యుమెంట్ అని తేల్చారన్నారు. ఇప్పటికీ పిటిషన్ లు వేసి దొంగ డాక్యుమెంట్లను ఒరిజినల్ డాక్యుమెంట్ గా రుజువు చేసే ప్రయత్నం చేస్తున్నారని, 24876 ఆఫ్ 2023 రిట్ పిటిషన్ లో బిడ్డలుగా తమకు హక్కు ఉందని, ఇక్కడ ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని అంటున్నారని తెలిపారు. 87 ఆఫ్ 2000 సూట్ ఫైల్ చేశారని, అప్పీల్ చేసినా కోర్టు డిస్మిస్ చేసిందని, వీరి ఉద్దేశం కోట్ల రూపాయల ఆస్తులు కొట్టేయాలనే దురాలోచనే అన్నారు. ఇందులో ఏ రాజకీయ పార్టీ కి సంబంధం లేదని, తప్పుడు సమాచారాన్ని ప్రజలలోకి చేరవేయటం సమంజసం కాదన్నారు. సమాజ హితం కోసమే కమ కమిటీ పని చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ ఇనాయతుల్లా, ట్రెజరర్ నూరుల్లా, జాయింట్ సెక్రటరీ ఆర్టీసీ బాబా, సభ్యులు బొల్లవరం బాషా, షకీల్ అహ్మద్, ఇక్బాల్, అడ్వకేట్ జిలానీ బాష, ఆయూబ్, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు అరటి తోటలు

- నేలరాలిన మామిడికాయలు నిమ్మకాయలు



**ఓబులవారిపల్లి మే 07:-** రైల్వే గ్రూప్ నియోజ కవర్గంలో మంగళవారం సాయంత్రం వేసిన భారీ గాలులు వర్షాలకు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి అలాగే అరటి తోటలు చెట్టు సగానికి విరిగిపడిపోయింది మామిడికాయలు నిమ్మకాయలు పండ్లతోటలు నేలరాలిపోయాయి అకాల వర్షాలు వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఓబులవారిపల్లి మండలంలో అరటి బొప్పాయి తమలపాకు తోటలు కు భారీగా నష్టం వాటిల్లింది ప్రతి ఏటా ఏదో ఒక సారి ప్రకృతి వైపరీత్యాలు వల్ల పండ్లతోటల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు ఆరుగాలం కాయ కష్టం చేసి పంటకు చేతికి వచ్చే సమయంలో ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంటలను పాడైపోవడంతో రైతుల అప్పులఊబిలో కోరుకుపోయి లక్షలాది రూపాయలు అప్పు తెచ్చుకుని తిరిగి అప్పు కట్టలేక భూములు కూడా అమ్ముకున్న దాఖలాలు ఉన్నాయి కొంతమంది రైతులు అప్పులు చేసి గ్రామాలు వదిలి బెంగళూరు తిరుపతి కాళహస్తి కదిరి తదితర జిల్లాలకు వలస కూలీలుగా వెళ్లి అక్కడే స్థిరపడి అప్పుడు ఇచ్చిన వారి వద్ద చివాట్లు తిట్లు తినలేక ఆత్మహత్య లే శరణ్యం అంటూ బోరును వినిపిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి పంటలకు సంబంధించిన దిగుబడులకు రైతులకు గిట్టుబాటు ధరలు వచ్చే విధంగా ప్రభుత్వాలు సర్వసూల్ బినామీ వ్యవస్థను రూపుమాపి రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కూటమిప్రభుత్వాన్ని కోరుతున్నారు

# బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

- బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కొరకు కర్నూలు నగరంలో ఆకస్మిక తనిఖీలు




**కర్నూలు మే 07:-** జిల్లావ్యాప్తంగా బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కర్నూలు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియు న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి. కబర్థి, కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ అన్నారు. బుధవారం కర్నూలు లో అసిస్టెంట్ కమీషనర్ అఫ్ లేబర్ ఆఫీసర్ సాంబశివరావు, ఐ సి డి ఎస్, ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మల ,కర్నూలు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీస్ డిసిబి సెక్రటరీ నాగరాజు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదాబేగం, బాల కార్మికులను గుర్తించడానికి ప్రత్యక్షంగా కదం కదిపారు. సంబంధిత శాఖ అధికారులు, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజర్, జాతీయ బాల శ్రమ ప్రాజెక్ట్, కర్నూలు, జిల్లా ప్రొబేషనరీ అధికారి, కౌన్సెలర్, సివిల్ సొసైటీ వారు, పోలీసు, జువెనైల్ సంక్షేమం మొదలైన అధికారుల సహకారంతో కర్నూలు పట్టణంలో బృందంగా వెళ్ళి పాతబస్టాండ్, రాజ్ విహార్, పెద్ద మార్కెట్, ఆనంద్ థియేటర్, భూపాల్ కాంప్లెక్స్ మొదలగు ప్రాంతాలలో షాప్స్ లలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఐదు మంది బాల కార్మికులను గుర్తించి వారికి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాడానికి సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని అన్నారు. ఎవ్వరికైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా షాప్స్ లలో బాల కార్మికులు కనిపిస్తే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబందిత శాఖల అధికారులు సిబ్బంది, పాల్గొనారు.

# భారత్ గర్జన ... సింధూరం మెరిసింది..




సగం ప్రపంచమంతా నిద్రపోతున్నది. మిగా సగం ప్రపంచం తమ పనుల్లో నిమగ్నమయ్యింది. నిదుర పోయిన వారికి ఏం జరిగిందో తెలియలేదు. పట్టపగలు అయినా మిగతా సగం ప్రపంచం గుర్తించలేదు.సరిగ్గా పహల్గామ్ దాడి జరిగిన పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ – భారత ప్రతీకారాగ్నితో ప్రత్యర్థి పాక్ గగన తలం సింధూర కాంతులతో ఎరుపెక్కింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో టెర్రరిస్టులు దాక్కున్న తొమ్మిది కలుగుల్లోకి దూరి భారతీయ విస్ఫోటక అస్త్రాలు నేలమట్టం చేశాయి. వాటిల్లో దాక్కున్న టెర్రరిస్టులు ఎంతమంది చచ్చారో లెక్క తేలాల్సివుంది. అంచనాకైతే వందమందికి పైనే వుంటారని తెలుస్తోంది. అర్ధరాత్రి చిమ్మచీకట్లో ఫెళఫెళార్భటులతో శత్రుభూమిలో నిప్పులు కురిపిస్తూ భారత్ జరిపిన ఈ దాడి అని తెల్లారేసరికల్లా తెలిసి యావత్తు ప్రపంచం ఉలిక్కి పడింది. పాకిస్తాన్ వెన్నులో అయితే వణుకే పుట్టింది. ఉన్మాదుల కాల్పుల్లో తమ భర్తల్ని కోల్పోయిన భారత స్త్రీలు– ముష్కర స్థావరాల్ని పేల్చేసిన భారతీయ అస్త్రాలు రగిల్చిన సింధూర కాంతుల్ని చూసి గర్వంతో ఉప్పొంగే వుంటారు. చరిత్రలో నిలిచిపోయే ఈ భారతీయ ప్రతీకార దాడికి ప్రపంచదేశాలన్నీ దన్నుగా నిలిచాయి. భారత్ ను దోషిగా నిలబెట్టాలని చివరి క్షణంలో పాకిస్తాన్ భద్రతాసమితిలో చేసిన దింపుడు కళ్లెం ప్రయత్నం బెడిసికొట్టింది. ఒక్కదేశం కూడా పాక్ తో కలిసి రాలేదు. రెండువారాల పాటు పకడ్బందీగా తెరవెనుక యుద్ధ వ్యూహాలు పన్ని, అందరి మద్దతు కూడగట్టి, పటిష్టమైన నిఘా వ్యూహం పన్ని నిర్వహించిన ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ సింధూర్ అని నామకరణం చేశారు. కాగల కార్యం మన సేన అత్యంత పకడ్బందీ వ్యూహంతో నిర్వహించిన తీరు అభినందనయం. మతం పేరిట జరిపిన మారణహోమంలో నిష్కరణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయక హిందూ పర్యాటకుల ఆత్మలు శాంతించాయని భావిద్దాం. ఇంతటితో ఊరుకో... దుస్సాహసానికి దిగితే సర్వనాశనం తప్పదు అని అమెరికా పాకిస్తాన్ కి చేసిన హెచ్చరికతో కూడిన హితవుకి తల ఒగ్గిందా సరే... లేకుంటే మళ్ళీ కల్లో కూడా వూహించడానికి భయంతో చచ్చేలా గుణపాఠం చెప్పడానికి భారతీయ సేనలు సరిహద్దుల్లో మోహరించాయి. తమ భర్తలను చంపిన మతోన్మాదుల రక్తంతో మన సోదరీమణుల ఎదుట తిలకం దిద్దిన సైన్యం సాహసానికి వందనం. మొత్తంగా కొందరు అనుకున్నట్లుగా కాకుండా ..ఆలస్యం లేదంటూనే.. భారత్ గర్జించింది. తన సత్తా ఏమిటో చాటింది. మనమేంటో మరోమారు పాక్‌కు రుచి చూపింది. పాముకు పాలుపోసి పెంచుతున్న ఉగ్రమూకల పుట్టలను పగులగొట్టింది. పహల్గామ్ ఊచకోత జరిగిన సరిగ్గా పక్షం రోజలకు అర్ధరాత్రి వేళ పాక్‌పై భారత్ యుద్ధవిమానాలు దాడికి దిగాయి. లక్ష్యాన్ని ఛేదించాయి. ఉగ్రస్థావరాలు లక్ష్యంగా చేసిన మెరుపుదాడితో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఉగ్రవాదులను మట్టుబెట్టే క్రమంలో కేవలం వారి స్థావరాలనే ఎంచుకుని లక్ష్యిత దాడులకు దిగింది. 9చోట్ల దాడులతో వందకు పైగానే ఉగ్రవాదులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. గత పాలకులు నెహ్రూ, ఇందిరాగాంధీల దూరదృష్టి లోపం వల్ల పాక్‌తో నిరంతరంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. నాకేం తెలియదని నంగనాచి కబుర్లు చెబుతోంది. అప్పట్లో జరిగిన యుద్ధాల్లో పాక్ జట్టు మనచేతికి వచ్చినా పాక్‌ను దయతలచి వదిలి పెట్టడం జరిగింది. ఏకుమేకు అయిన చందంగా పాక్ పక్కలో బల్లెంగా మారింది. అందుకుభారీ మూల్యం చెల్లించుకుంటూనే ఉన్నాం. ఆనాడే 90వేల మది సైన్యం భారత్ చేతికి చిక్కినా.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి పట్టుబట్టలేదు. అనేక విషయాలను అలాగే వదిలేశాం. ఇలా చేయడంతో ఇంతకాలం మనం ఎన్నో ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎంతగా అంటే మొన్నటికి మొన్న పాక్ ఉగ్రమూకలు పహల్గామ్‌లో అమాయకులైన హిందువులు 27మందిని అమానుషంగా కాల్చి పారేశారు. హిందువా కాదా అని తేల్చుకుని మరీ కాల్చారు. ఇంతకన్నా దారుణం మరోటి లేదు. భారత్‌ను చీల్చుకుని పుట్టుకొచ్చిన పాక్, బంగ్లాలు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందాన వ్యవహరిస్తున్నాయి. వారికి సరైన రీతిలో బుద్ది చెప్పాల్సిన సమయంలో ఇప్పుడు భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుని ఆపరేషన్ సింధూర్‌ను అమలు చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు, పాక్ భూభాగంలోని మొత్తం 9 ఉగ్రస్థావరాల పై అర్ధరాత్రి దాటిన తరవాత విరుచుకుపడి దాడులు చేసింది. అరగంటలోపే లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. అందరూ నిద్రపోతున్న వేళ..ఎలాంటి అలజడి లేకుండా భారత సైన్యం లక్ష్యం పూర్తి చేసింది. మూడో కంటికి తెలియకుండా...ఇంతకాలం భారత్ ఏంచేస్తుందో కూడా ఊహకందని విధంగా దాడులతో సమాధానం ఇచ్చింది. ఇది ఇంతటితోనే ఆగుతుందని అనడానికి లేదు. పాక్ నుంచి వచ్చే ప్రతిస్పందన ఆధారంగా మన దాడులు మరింతగా ఉండే అవకాశం లేకపోలేదు. దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యాక అక్కడ ప్రశాంత వాతావణం ఏర్పడి, పర్యాటకం మళ్లీ పురివిప్పింది. దీనిని చెడగొట్టే లక్ష్యంతో పాక్ కుట్రలు పన్నుతోంది. అవకాశం దొరికినప్పుడల్లా కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తుతోంది. దరిమిలా ఉగగ్రవాద గ్రూపులు పెట్రేగుతున్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్‌లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు దేశానికి రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి సాహసోపేత చర్యలకు పూనుకుంది. అక్కడ మళ్లీ పచ్చదనం వెల్లివిరిసింది. స్వేచ్ఛగా పౌరులు అక్కడకు వెళ్లడం అలవాటు చేసుకున్నారు. అయితే వక్రబుద్ధితో ఉన్న పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి ఉసిగొల్పింది. ఈ క్రమంలో జరిగిన దాడే పహల్గామ్ ఊచకోతగా చూడాలి. ఇక ఎంతమాత్రం ఉపేక్షించమని భారత్చేసిన హెచ్చరికతో పాక్ దారికి రావాలి. లేకుంటే ప్రపంచ పటంలో పాక్ ఆనవాళ్లు కూడా ఉండవని గుర్తించాలి.

## భారత్ ఓపికను పరీక్షించిన పాక్




- ఉగ్రదాడులతో ఉపేక్షించరాదని నిర్ణయం
- ఉగ్రమూకల శిక్షణ స్థావరాల సమచారాం సేకరణ
- లక్ష్యిత దాడులను సురక్షితంగా పూర్తి చేసేలా వ్యూహం

**న్యూఢిల్లీ,మే7:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సింధూరంతో దాడులు చేసి వందమంది ఉగ్రమూకలను మట్టుబెట్టింది. ఇంతకాలం ఎంతో ఓపికాగా ఉంటున్న క్రమంలో పాక్ తీరుతో భారత్‌కు సహనం నశించింది. ఆ ఉగ్రమూక అమాయకుల ప్రాణాలు తీయడమే కాక.. మీ ప్రధానికి వెళ్లి చెప్పండనడంతో ఇక వారిని ఏమాత్రం ఉపేక్షించకూడదని నిర్ణయించుకొంది. పఠాన్ కోట్ నుంచి రియాసీ దాడి వంటి పెద్ద కుట్రలకు కేంద్రాలుగా నిలిచిన శిక్షణ శిబిరాలను మొత్తంగా నేలమట్టం చేసింది. ఇక్కడి స్థావరాల గుట్టును భారత్ నిఘా వర్గాలు ఎప్పటినుంచో సేకరించి పెట్టాయి. మొత్తం స్థావరాల గుట్టును పసిగట్టారు. అందుకే లక్ష్యిత దాడులు చురుకుగా చేయగలిగారు. బహవల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్. ఇది సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. జైషే మహ్మద్‌కు దీనిని ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి. మసూద్ అజార్ సన్నిహితులు ఈ కేంద్రం నుంచి ఆత్మాహుతి దాడులకు శిక్షణ ఇవ్వడం, వ్యూహాలు పన్నడం వంటివి చేశారు. దీనిని జైషే చీఫ్ మసూద్ ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్–2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబసభ్యులు కూడా దీనిలో ఉంటున్నారు. 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దఎత్తున లష్కరే క్యాడర్ ఇక్కడ నివాసం ఉంటోంది. వీరిలో కమాండర్లు, శిక్షకులు ఉన్నారు. లష్కరేలో చేరిన వారిని ఇక్కడ తరచూ హాఫీజ్ సయీద్ వచ్చి ఆహ్వానం పలుకుతాడు. ఇక్కడ అత్యధికంగా 250 మందికి ట్రైనింగ్ ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయి. ఎప్పుడూ 50–100 మంది ఉంటారు. ఫిజికల్ శిక్షణతోపాటు–.. జీపీఎస్ వాడటం, మ్యాప్ రీడింగ్, ఆయుధ వినియోగం, ప్రత్యేకమైన ఆయుధాల వాడకంపై శిక్షణ ఇస్తారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్‌ఐ కార్యకలాపాలు కూడా ఇక్కడ చురుగ్గానే ఉంటాయి. వీరికి అవసరమైన ఆయుధాలను పాక్ సైన్యం సమకూరుస్తుంది. ముజఫరాబాద్‌లోని సైద్నా బిలాల్ ఉగ్ర స్థావరం. పీఓకేలోని జైషే ప్రధాన కేంద్రాల్లో ఇది ఒకటి. ముఫ్తీ అస్గర్ ఖాన్ కశ్మీరీ దీనికి అధిపతి. భారత్ నుంచి పారిపోయిన.. ఆసిక్ నెంగ్రూ, జైషే కమాండర్ అబ్దుల్ జిహాదీలు కూడా ఈ క్యాంప్‌ను వాడుకొన్నారు. ముజఫరాబాద్ రెడ్‌ఫోర్ట్‌కు ఎదురుగా ఉంటుంది. ఇక్కడికి వచ్చేవారికి పాక్ ఎస్ఎస్‌జీ కమాండోలు శిక్షణ ఇస్తారు. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు వీలుగా దీన్ని రవాణా క్యాంప్‌గా నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎప్పుడూ 50–100 మంది ఉగ్రవాదులు ఉంటారని సమాచారం.మురిద్కేలోని మర్కాజ్ తోయిబా. సరిహద్దుకు 30 కిలోమీటర్ల దూరంలోని లష్కరే క్యాంపు కార్యాలయం ఇది. దాదాపు 82 ఎకరాల్లో ఏర్పాటు– చేసిన ఉగ్ర క్యాంపస్ ఇది. ఇందులో మదర్సా, మార్కెట్ వంటివి కూడా ఉన్నాయి. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడంలో ఈ క్యాంపస్‌దే కీలక పాత్ర. ఇది లష్కరే హెడ్‌క్వార్టర్‌గా పనిచేస్తోంది. దాదాపు 1000 మంది వరకు ముష్కరులు ఇక్కడ ఉగ్ర శిక్షణ పొందుతున్నారు. దీని నిర్మాణానికి 2000 సంవత్సరంలో అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ 10 మిలియన్ డాలర్లు డొనేషన్‌గా ఇచ్చాడు. 26/11 ఉగ్రదాడికి పాల్పడిన దుర్మార్గుల్లో ఒకడైన అజ్మల్ కసబ్‌కు ఇక్కడే శిక్షణ ఇచ్చారు. ఈ దాడి కుట్రదారులు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ, తహవ్వూర్ రాణా ఈ కేంద్రాన్ని సందర్శించారు. లష్కరే సిద్ధాంతకర్తలు అమిర్ హమ్జా, అబ్దుల్ రెహ్మాన్ అబ్దీ, జాఫర్ ఇక్బాల్ ఈ ప్రాంగణంలోనే నివాసం ఉంటున్నారు. లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్, జకీర్ రహ్మాన్ లఖ్వీలకు ఇక్కడ ఇళ్లు ఉన్నాయి. తెహ్రా కలాన్‌లోని సర్జల్ క్యాంప్. జైషే మహ్మద్ ఉగ్ర స్థావరం ఇది. దీన్ని కూడా జమ్మూకశ్మీర్ లోకి ఉగ్రవాదులను పంపించేందుకు ఉపయోగిస్తున్నారు. భారత్‌లోని సాంబా సెక్టర్‌కు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. భారత్‌లోకి రహస్య సొరంగాలు తవ్వేందుకు ఇది కేంద్రంగా ఉంది. షకర్‌గర్ ప్రాంతాన్ని లష్కరే, జైషేలు సొరంగాల నెట్‌వర్క్‌గా మార్చేశాయి. భారత్‌లోకి ఆయుధాలు, మత్తు పదార్థాలు రవాణా చేసేందుకు ఇది ప్రధాన లాంచ్‌ప్యాడ్. ఇక్కడ కంట్రోల్ రూమ్ కూడా ఉంది. వీటిల్లో హిజ్బుల్ ముజాహిద్దీన్ రేడియో రిసీవర్లు, కమ్యూనికేషన్ సెంటర్లు ఉన్నాయి. జైషే కమాండర్లు ఇక్కడికి వచ్చి వెళుతుంటారు. ఖలిస్థాన్ –టైగర్ ఫోర్స్‌కు ఇక్కడ పారా ÷–లగైడింగ్‌లో శిక్షణ కూడా ఇచ్చారు. పఠాన్ కోట్ ఎయిర్ బేస్‌పై దాడి చేసిన ఉగ్రవాదులకు జైషే కమాండర్ షాహిద్ లతీఫ్ ఇక్కడే బ్రెయిన్ వాష్ చేశాడు. సియాల్‌కోట్‌లోని మెహ్మూనా జోయా క్యాంప్. అంతర్జాతీయ సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో ఉన్న హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరం ఇది. దీనికి చుట్టూ నివాస భవనాలు ఉన్నాయి. దీనికి మోహద్ ఇర్ఫాన్ ఖాన్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇతడు 1995లో జమ్మూలోని మౌలానా ఆజాద్ స్టేడియంలో వరుస పేలుళ్లకు పాల్పడ్డాడు. నాడు గవర్నర్ కేవీ కృష్ణారావు త్రుటిలో ఈ దాడుల నుంచి బయటపడ్డారు. ఈ ఉగ్ర స్థావరంలో దాదాపు 50 మంది ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు– ఉన్నాయి. ఎల్లప్పుడూ ఇక్కడ దాదాపు 20–25 మంది ఉంటారు. బర్నాలలోని మర్కాజ్ అహ్లే హదిత్ ఉగ్ర స్థావరం. ఇది లష్కరే తోయిబా ఉగ్ర క్యాంప్. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భింబెర్ జిల్లాలో ఉంది. ఇక్కడ 150 మందికి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు– ఉన్నాయి. ఎప్పుడూ కనీసం 40 మంది ఉంటారు. ఈ కేంద్రాన్ని లష్కరే కమాండర్ ఖాసీం గుజ్జర్, అనాస్‌జరార్ నిర్వహిస్తున్నారు. పూంఛ్–రాజౌరి–రియాసీ సెక్టార్‌లోకి లష్కరే ఉగ్రవాదులు, ఆయుధాలను పంపించేందుకు దీన్ని వినియోగిస్తున్నట్లు సమాచారం. కోట్లిలోని మర్కాజ్ అబ్బాస్ ఉగ్ర స్థావరం. నియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఈ క్యాంప్ ఉంది. కోట్లీ– మిలిటరీ క్యాంప్‌నకు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో దీనిని నిర్వహించడం గమనార్హం. ఇక్కడ 125 మంది శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు– ఉన్నాయి. ఏ సమయంలోనైనా కనీసం 50 మంది ఉంటారు. హాఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్ ఖారీజరార్ ఈ కేంద్రానికి హెడ్. జైషే వ్యవస్థాపక సభ్యుల్లో ఒకడు. గతంలో హర్కత్ ఉల్ ముజాహిద్దీన్‌లో పనిచేశాడు. 2016 నగ్రోటాలోని బాలెనీ ఆర్మీ క్యాంప్‌పై దాడిలో ఇతడి హస్తం ఉన్నట్లు– ఎన్ఐఏ వెల్లడించింది. పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జైషే తన ఆయుధాలు, మందుగుండును దశాకా మర్కజ్ నుంచి తరలించి ఇక్కడ నిల్వ చేయడం మొదలుపెట్టింది. అవసరమైనప్పుడు షకూర్ స్వయంగా ఆయుధాలను తన వాహనంలో సియాల్‌కోట్‌కు తరలిస్తాడు. 2023 ఏప్రిల్ 20న పూంఛ్‌లో జరిగిన దాడులకు, జూన్ 24న బస్సులో ప్రయాణిస్తున్న అమాయక యాత్రికులపై దాడికి ఇక్కడి ఉగ్రవాదులే కారణం అని సమాచారం. కోట్లిలోని మస్కర్ రహీల్ షహీద్. పీఓకేలో హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన స్థావరం ఇది. దాదాపు 200 మందికి ఉగ్ర శిక్షణ ఇచ్చేలా దీనిని నిర్మించారు. ప్రస్తుతం అక్కడ 30 మంది వరకు ఉండొచ్చని అంచనా. తుపాకీల వినియోగం, శారీరక దృఢత్వంపై శిక్షణ ఇస్తారు. దీంతోపాటు– బోర్డర్ యాక్షన్ టీ–మ్, స్నైపింగ్ –టె–క్నిక్‌లు కూడా నేర్పిస్తారు. ఉగ్ర విద్యార్థులను కొండల్లోకి తీసుకెళ్లి.. పర్వత యుద్ధ తంత్రాల్లో శిక్షణ ఇస్తారు. హిజ్బుల్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్ దీనికి అధిపతి. అతడే కొత్త ఉగ్రవాదులకు ఇక్కడ స్వాగతం పలుకుతాడని పేరుంది. అంతేకాదు శిక్షణను కూడా అతడే పర్యవేక్షిస్తాడు. కొండల ప్రాంతంలో ఉండే ఈ క్యాంప్‌లో నాలుగు గదులు, బ్యారక్‌లు ఉన్నాయి. వీటిలో పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉన్నట్లు– సమాచారం. వీటితోపాటు– ఉగ్రవాదులకు బ్రెయిన్ వాష్ చేసేందుకు అవసరమైన ప్రచార సామగ్రి పెద్దఎత్తున ఇక్కడ నిల్వ చేస్తారు. ముజఫరాబాద్ లోని షవాయ్ నాలా క్యాంప్. ఇది 2000 సంవత్సరం నుంచి పనిచేస్తోంది. దీనికి హుజైఫా బిన్ యెమెన్, బైత్ ఉల్ ముజాహిద్దీన్ అనే పేర్లు కూడా ఉన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తంగ్ధర్ సెక్టార్‌లో సరిహద్దుకు 30 కిలోమీటర్ల పరిధిలో షవాయ్ లష్కరే క్యాంప్ ఉంది. ఈ ముఠాకు కీలకమైన క్యాంప్ ఇది. లష్కరే కమాండర్ అబు దుజానా దీనికి ఇన్‌ఛార్జి.



## పాక్‌తో యుద్ధ పరిస్థితులు

**- ప్రధాని మోడీ విదేశీ పర్యటనలు రద్దు**

**న్యూఢిల్లీ,మే7:** పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో భారత ప్రధాని మోడీ చేపట్టాల్సిన పలు విదేశీ పర్యటనలు రద్దయ్యాయి. రద్దుకు గల కారణాలను కేంద్రం వెల్లడించినప్పటికీ దేశీయ అంశాలకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా విదేశీ పర్యటనలు రద్దైనట్టు– తెలుస్తోంది. ఈ నెలలో క్రోయేషియా, నార్వే, నెదర్‌ల్యాండ్స్ పర్యటించాల్సి ఉండగా ఇది ర్దదైంది. మరో రెండు రోజుల్లో చేపట్టాల్సిన రష్యా పర్యటనను కూడా ప్రధాని మోదీ రద్దు చేసుకున్నారు. నాజీలపై సోవియట్ యూనియన్ విజయాన్ని పుస్కరించుకుని మే 9 విక్టరీ డే వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనాల్సి ఉండగా పర్యటన చివరి నిమిషంలో రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఈ విషయాన్ని రష్యా ప్రతినిధి కూడా ధ్రువీకరించారు. భారత్ తరపున మరో అధికారి హాజరు కావొచ్చని అన్నారు. పహల్గాం దాడికి కారణమైన పాక్ ఉగ్రమూకలను అంతమొందించేందుకు భారత్ దయాది దేశంలోని ఉగ్రస్థావరాలపై సైనిక దాడులు బుధవారం అర్ధరాత్రి1.44 గంటలకు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం తొమ్మిది స్థావరాలపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో 70కి పైగా ఉగ్రవాదులు అంతమయ్యారు. జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటు–ంబసభ్యులు 10 మంది కూడా అంతమయ్యారు.ఇదిలా ఉంటే, ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత ప్రధాని మోదీ రాష్ట్రపతి ముర్ముతో సమావేశమయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అంతకుమునుపు, కేబినెట్ సమావేశంలో పాల్గొన్న ప్రధాని పరిస్థితిని సమీక్షించారు. ఇక పహాల్గాం బాధితుల తరుపున ప్రతీకారం తీర్చుకున్న త్రివిధ దళాలను దేశప్రజలు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ప్రముఖులు మొదలు సామాన్యులకు సోషల్ మీడియావేదికగా సెల్యూట్ చేస్తున్నారు. ప్రధాని మోదీ కూడా త్రివిధ దళాలను, కేబినెట్‌ను ఈ సందర్భంగా ప్రశంసించారు.

# ‘ఆపరేషన్ సిందూర్’ ఐపీఎల్‌పై చూపనుందా?



2025 ఐపీఎల్ సీజన్ సజావుగా సాగిపోతోంది. ఉత్కంఠ భరిత మ్యాచ్?లు, కళ్లు చెదిరే సిక్స్‌లతో ఆటగాళ్లు ప్రేక్షకులకు మజానిస్తున్నారు. ఈ సీజన్?లో ఇప్పటికే 56 మ్యాచ్‌లు ముగిశాయి. మరో 18 మ్యాచ్?లు జరగాల్సి ఉంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఐపీఎల్ మే 25 దాకా జరగాల్సి ఉంది. అయితే పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై భారత్ తాజాగా జరిపిన దాడి, ఐపీఎల్? షెడ్యూల్?పై ప్రభావం చూపనుందని ప్రచారం సాగుతోంది. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ మంగళవారం అర్ధరాత్రి ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో పాక్? ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా దాడి చేసింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్?లో ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడితో విరుచుకుపడింది. దీంతో ప్రస్తుతం భారత్-పాకిస్థాన్ మధ్య టెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ నిర్వహించడం కష్టమేనని, విదేశీ ప్లేయర్లను తమతమ క్రికెట్ బోర్డులు వెనక్కి రమ్మంటాయేమో? అని అభిమానుల్లో సందేహాలు తలెత్తుతున్నాయి. దీనిపై బీసీసీఐ స్పందించింది. ఈ సందేహాలపై క్లారిటీ ఇచ్చింది.దేశంలోని ప్రస్తుత పరిస్థితులను బీసీసీఐ గమనిస్తుందని బోర్డు మెంబర్ చెప్పారు. ‘ఆపరేషన్ సిందూర్’ ఇంపాక్ట్ ఐపీఎల్?పై ఉండదని స్పష్టం చేశారు. టోర్నీ యథావిధిగా సాగుతుందని బుధవారం ఉదయం వెల్లడించారు. ‘ఐపీఎల్ షెడ్యూల్?పై ‘ఆపరేషన్ సిందూర్’ ప్రభావం లేదు. భారత్?లో ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీకి బ్రేక్ పడే ఛాన్స్ లేదు. పరిస్థితులు కఠినంగా మారితే అప్పుడు నిర్ణయం తీసుకుంటాం. ప్రస్తుతానికైతే అంతా షెడ్యూల్ ప్రకారమే జరుగుతుంది’ అని బుధవారం బీసీసీఐ మెంబర్ ఒకరు మీడియాకు చెప్పారు. భారత్ కాకుండా వేరే దేశంలో ఇలాంటి పరిస్థితులు ఎదురైతే, విదేశీ క్రికెట్ బోర్డులు వెంటనే తమ క్రికెటర్లను వెనక్కి పిలిపించుకునేవి. కానీ, భారత్‌లో భద్రతా పరంగా ఇబ్బంది ఉండదని ఆ బోర్డు పెద్దలకు కూడా తెలుసునని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ విషయంపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ స్పందించారు. ఇప్పటివరకు విదేశీ క్రికెటర్లు ఎవరూ తమ భద్రతపై ఆందోళన చెందలేదని పేర్కొన్నారు. కాగా, భారత ఆర్మీ చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’పై యావత్ దేశమంతా భద్రతా దళాలపై ప్రశంసలు కురిపిస్తోంది. దీనిపై క్రికెటర్లు కూడా స్పందించారు.

# ధోనీ రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా?



కెప్టెన్ కూల్‌గా క్రికెట్‌లో గుర్తింపు పొందిన భారత క్రికెట్ మాజీ కెప్టెన్‌గా మహేంద్ర సింగ్ ధోని ఎట్టకేలకు రిటైర్మెంట్ ప్రకటించనున్నాడు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయని.. ఈ సీజన్ చివరి రోజు ‘గుడ్‌బై’ ప్రకటన చేసే అవకాశం ఉందని చర్చ నడుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఘోరంగా విఫలమై పాయింట్ల పట్టికలో చివరన నిలుస్తోంది. జట్టు గడ్డు పరిస్థితుల్లో ఉండడం.. ఫామ్‌లో లేకపోవడం వంటి కారణాలతో ఇక ధోనీ వైదొలుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2023లో తన 5వ ట్రోఫీని గెలుచుకున్న తర్వాత ధోని రిటైర్మెంట్ ప్రకటిస్తాడని అందరూ భావించారు. కానీ నాటి నుంచి నేటి వరకు ఇంకా రిటైర్‌మెంట్ ప్రకటించకపోగా క్రికెట్‌లో మాత్రం ఆయన రిటైర్మెంట్ తీవ్ర చర్చ నడుస్తోంది. రెండు సీజన్లుగా ధోనీ తన అభిమానుల కోసం మాత్రమే ఆడుతున్నాడు. చివరి రెండు ఓవర్లలో మాత్రమే బ్యాటింగ్‌కు వచ్చే ధోని ఇప్పటికీ వికెట్ కీపింగ్‌లో ఎప్పటిలాగే చురుగ్గా ఉన్నాడు. బ్యాటింగ్‌లో.. నాయకత్వంలో కూడా ధోనీ విఫలమవుతున్నాడనే చర్చ జరుగుతోంది. ఈ పరిస్థితిలో ధోని తన రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడని విస్తృతంగా చర్చ జరిగింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధోని ఆట చూడటానికి అతడి తల్లిదండ్రులు స్టేడియానికి వచ్చారు. చెన్నైలో జరిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్ కోసం ధోని తల్లిదండ్రులు, భార్య, పాప ప్రత్యక్షమైన విషయం తెలిసిందే.భారత క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా.. ఐపీఎల్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా ఎంఎస్ ధోనీ విజయవంతం సాధించాడు. విజయాలకు పెట్టింది పేరుగా ధోనీ నిలిచాడు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు కెప్టెన్‌గా ఇప్పటివరకు అతను 5 ట్రోఫీలను గెలుచుకున్న విషయం తెలిసిందే. అతను 2024లో తన కెప్టెన్సీని రుతురాజ్ గైక్వాడ్‌కు ఇచ్చాడు. అప్పటి నుంచి ధోనీ చెన్నై తరపున ఆటగాడిగా మాత్రమే కొనసాగుతున్నాడు. చేతి గాయం కారణంగా రుతురాజ్ మొత్తం ఐపీఎల్ నుంచి వైదొలగడంతో ధోని మరోసారి కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాల్సి వచ్చింది.ఐపీఎల్ 2025 సీజన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు వారి అభిమానులకు చేదు జ్ఞాపకంగా మిగిలిపోయేది. మెగా వేలం తర్వాత జట్టు కలయిక సరిగ్గా లేదు. వరుస ఓటములతో ఈ సీజన్‌లో అత్యంత ఘోర ప్రదర్శన చేసింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్‌లో రెండు విజయాలను మాత్రమే నమోదు చేసింది. ఒకటి రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వంలో అయితే.. ఒకటి ధోని నాయకత్వంలో గెలిచింది. ఐపీఎల్‌లో వరుసగా రెండేళ్లుగా ప్లే ఆఫ్ రౌండ్‌కు చెన్నై జట్టుఅర్హత సాధించకపోవడం ఇదే తొలిసారి. ఓటమికి ప్రధాన కారణం రాహుల్ తిరుపతి, విజయ్ శంకర్, దీపక్ హుడాల పేలవమైన ప్రదర్శనగా చర్చ జరుగుతోంది.

# నేను రోహిత్‌ను గౌరవిస్తాను..

**- మా మధ్య విభేదాలు లేవు**
**- టీఆర్పీ పెంచుకోవడానికి పుకార్లు**
**- గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు**

ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఇండియాఏ2047 సమ్మిట్ “టీమ్ ఇండియా – ఆల్ ఫర్ వన్, వన్ ఫర్ ఆల్” అనే సెషన్‌ను ఎంతో ఆసక్తిగా సాగింది. ఇందులో మాజీ క్రికెటర్, ప్రస్తుత టీం ఇండియా మెయిన్ కోచ్ గౌతమ్ గంభీర్ పాల్గొన్నారు. ఈ సెషన్ గంభీర్ కోచ్‌గా ప్రయాణం, భవిష్యత్తు పట్ల అంచనాలు, టీంను నడిపించడంలో సవాల్‌లు అన్నింటిపై మాట్లాడారు. అద్భుతమైన ప్రారంభంతో కోచింగ్ పదవి చేపట్టిన గంభీర్ శ్రీలంక, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన పరాజయాలు గంభీర్‌పై విమర్శలకు కారణయ్యాయి. తర్వాత దుబాయ్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయం దిశగా భారత్‌ను నడిపించారు. కామెంటరీ బాక్స్‌లో కూర్చుని తనను ప్రశ్నించేవారు భారత క్రికెట్‌ను వారి కుటుంబ ఆస్తిగా భావిస్తారని అన్నారు. గాజు ఇంట్లో ఉంటూ ఇతరుల ఇళ్లపై రాళ్ళు విసిరే ముందు 10 సార్లు ఆలోచించాలని సూచించారు. మేఘా ప్రసాద్‌తో జరిగిన సంభాషణలో గంభీర్ గత ప్రయాణం గురించి, ఆటగాడి నుంచి కోచ్‌గా మారడంలో సవాళ్లు, ఒత్తిళ్ల నిర్వహణలో సమతుల్యత, నాయకత్వంపై ఫిలాసఫీ వివరించారు. ‘కొంతమంది’ వ్యాఖ్యాతలు, నిపుణులు తనను, భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా తన పదవీకాలాన్ని విమర్శించడానికి ఏ అవకాశాన్ని ఎలా వదులుకోలేదో వివరించడంతోనే గంభీర్ ప్రసంగం ప్రారంభించారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో విభేదాలు ఉన్నాయనే పుకార్లకు చెక్ పెట్టారు. సెషన్ అంతటా గౌతమ్ గంభీర్ అనేక ప్రశ్నలు సంధించారు. కోల్‌కతా నైట్ రైడర్స్‌ను తాను మిస్ అవ్వనని చెప్పారు. రోహిత్ శర్మ, గౌతమ్ గంభీర్ మధ్య విభేదాలు ఉన్నాయని పుకార్లు వస్తున్నాయని అడిగితే... “ముందుగా ఇలాంటి ప్రశ్నలు అడిగే వ్యక్తులు ఎవరు అని నేను అడగాలనుకుంటున్నాను? సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్‌లను నడుపుతున్న వ్యక్తులు తమ టీఆర్పీని పెంచుకోవడానికి ఇది చెబుతున్నారు.” 2 నెలల క్రితం టీమ్ ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుందని గంభీర్ అన్నారు. “మనం ఛాంపియన్స్ ట్రోఫీని గెలవకపోతే, మీడియాలో నన్ను ఎలాంటి ప్రశ్నలు అడిగేవారో నాకు తెలియదు” అని అన్నారు. భారత జట్టు కోచ్, కెప్టెన్ కలిసి 2 నెలల క్రితం ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్నారని, అయినప్పటికీ అలాంటి ప్రశ్నలు అడగడం సరైనది కాదని గంభీర్ అన్నారు.”రోహిత్ శర్మ భారత క్రికెట్‌కు చేసిన దాని సేవ పట్ల నాకు చాలా గౌరవం ఉంది. రోహిత్ జట్టులోకి వచ్చినప్పుడు కూడా గౌరవంగా చూశాను. భవిష్యత్తులో కూడా నా ఆలోచన అలాగే ఉంటుంది. టీఆర్పీ పెంచడానికి అలాంటి ప్రశ్నలు అడిగే వ్యక్తులు తమ పరిశోధనను సరిగ్గా చేయాలి” అని అన్నారు. 2025 ఫైనల్ స్టేజ్‌కు చేరుకుంది. ఆ తర్వాత టీం ఇండియా ఇంగ్లాండ్‌లో పర్యటించాల్సి ఉంది. భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరుగుతుంది. ఇంగ్లాండ్ పర్యటన కోసం భారత జట్టు ఎలా ఉంటుందనే ప్రశ్నలు వస్తున్నాయి. టెస్ట్ జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్థానంపై అనుమానాలు ఉన్నాయి. దీనికి సమాధానంగా గౌతీ మాట్లాడుతూ... జట్టు ఎంపిక సెలక్షన్ కమిటీ ద్వారా జరుగుతుంది. కాబట్టి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీని జట్టులో చేర్చుకోవడం తన చేతుల్లో లేదని అన్నారు. కోచ్‌గా తన పని జట్టు నుంచి ఉత్తమ ప్లేయింగ్-11ని సిద్ధం చేయడమేనని గంభీర్ తెలిపారు.”కోచ్ మాత్రమే జట్టును సిద్ధం చేస్తాడనే ఈ నమ్మకాన్ని తొలగించండి. నా కంటే ముందు ఉన్న కోచ్‌లు జట్టును ఎంపిక చేసేవారు కాదు, నేను కూడా అలా చేయను. సెలెక్టర్లు నా కంటే బాగా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పగలిగేవారు.”గౌతమ్ గంభీర్ రాబోయే 2 సంవత్సరాలు టీమ్ ఇండియా ప్రధాన కోచ్‌గా కొనసాగనున్నారు. అటువంటి పరిస్థితిలో, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు బ్లూప్రింట్‌లో తాను తయారు చేసిన జట్టులో స్థానం ఇచ్చారా లేదా అని కూడా గంభీర్‌ను అడిగింది ఏబీపీ. “ఇద్దరూ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వగలిగితే, విరాట్, రోహిత్ కచ్చితంగా టీమ్ ఇండియాలో భాగంగా ఉంటారు. మీరు మీ కెరీర్‌ను ఎప్పుడు ప్రారంభించి ముగించాలి అనేది మీ వ్యక్తిగత నిర్ణయం. మీ కెరీర్ ఎప్పుడు ముగియాలో ఏ బీసీసీఐ, కోచ్ లేదా సెలెక్టర్ మీకు చెప్పలేరు. ఎవరూ మిమ్మల్ని బ్యాన్ చేయలేరు. మీరు ఫిట్‌గా ఉంటే, 40, 45 సంవత్సరాల వయస్సు వరకు ఆట కొనసాగించవచ్చు.”తనపై వస్తున్న విమర్శలు, ఆరోపణలపై గంభీ ఘాటుగా స్పందించారు. ఇలాంటివి తాను ఎప్పుడో ఊహించానని అన్నారు. కానీ ‘భారతదేశాన్ని గర్వపడేలా’ చేయాలనే తన ఉద్దేశ్యం నుంచి ఎప్పుడూ మరలలేదన్నారు. అది తన కెరీర్ చివరి రోజు వరకు ఉంటుందని గౌతమ్ అన్నారు. “నా ప్రయాణం ఎల్లప్పుడూ కొన్ని ఒడిదుడుకులను ఎదుర్కొంటూనే ఉంటుంది. భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా నా ఉద్యోగం ప్రశంసలు, విమర్శలను ఎదుర్కొంది. నేను ఇప్పటికీ అలాగే ఉన్నాను, ఎందుకంటే గ్రాఫ్ ఎల్లప్పుడూ హెచ్చు తగ్గులను చూస్తుంది.””నా కోచింగ్ కెరీర్‌లో కేవలం 8 నెలలకే విమర్శలను నేను స్వాగతిస్తున్నాను. అయినా సరే బాగానే ఉన్నాను. కానీ 20-25 సంవత్సరాలుగా కామెంటరీ బాక్స్‌లో కూర్చున్న కొంతమంది వ్యక్తులు నా ప్రతి చర్యను ప్రశ్నిస్తూనే ఉన్నారు. “”వారు ‘భారత్ క్రికెట్ వాళ్ల సొంత జాగీర్ అనుకుంటున్నారు’ పూర్తిగా తప్పు భారత క్రికెట్ ఈ దేశంలోని 140 కోట్ల జనాభాకు చెందినది. అది ఎప్పటికీ అలాగే ఉంటుంది.” “నా కోచింగ్ నుంచి, నా బ్యాటింగ్ రికార్డుల వరకు, నా కంకషన్ వరకు, వారు ప్రతిసారీ నాపై ప్రశ్నలు సంధించారు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజేత జట్టుకు కేటాయించిన బహుమతి డబ్బుపై కూడా. ఈ దేశంలోని అందరికీ నేను నా వస్తువులను ఎక్కడ ఉంచాలో, ఎక్కడ ఉంచానో చెప్పనవసరం లేదు, కానీ దేశంలో నివసిస్తున్నప్పుడు డబ్బు సంపాదించి, ఆపై వారి ఇష్టానుసారం వెళ్లిపోతున్న ఎంఆర్ఐలు చాలా మంది ఉన్నారు.””నేను నా చివరి శ్వాస వరకు భారతీయుడిగా ఉంటాను పన్ను ఆదా చేయడానికి నేను ఎంఆర్ఐ ని కాను.”అని అన్నారు.



# కోహ్లీలా మరే ఆటగాడు ఒంటి చేత్తో మ్యాచ్‌లు గెలిపించలేరు

**- కోహ్లీపై వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంస జల్లు**



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్(ఆర్‌సీబీ) స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంస జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీలా మరే ఆటగాడు ఒంటి చేత్తో మ్యాచ్‌లు గెలిపించలేరని, అందుకే అతన్ని గోట్(గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్)గా, దిగ్గజ ప్లేయర్‌గా పిలుస్తారని చెప్పాడు. క్రిక్‌బజ్ షోలో సెహ్వాగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు.’జనాలు విరాట్ కోహ్లీ గోట్ లేదా లెజెండ్ అని ఎందుకు పిలుస్తారు? అంటే.. అతను ఒంటి చేత్తో మ్యాచ్‌లను గెలిపిస్తాడు. తన జట్టు ఓడిపోకుండా చూసుకుంటాడు. అతను క్రీజులో ఉన్నాడంటే జట్టు విజయం ఖాయమని అనుకునేలా భరోసా ఇస్తాడు. విరాట్ కోహ్లీ కంటే భారీ సిక్సర్లు, మెరుగైన షాట్స్ కొట్టి ఆటగాళ్లు చాలా మంది ఉన్నారు. కానీ కోహ్లీలా ఒంటి చేత్తో మ్యాచ్ గెలిపించే ఆటగాళ్లు లేరు. అతను ఒక్కసారే కాదు.. ప్రతీసారి మ్యాచ్‌లను గెలిపిస్తాడు.’అని వీరేంద్ర సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో విరాట్ కోహ్లీ అసాధారణ ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఇప్పటి వరకు జరిగిన 11 మ్యాచ్‌ల్లో 143.46 స్ట్రైక్‌రేట్, 63.13 సగటుతో 505 పరుగులు చేశాడు. ఇందులో 7 హాఫ్ సెంచరీలు ఉండగా.. అత్యధిక స్కోర్ 73 నాటౌట్. ఈ టోర్నీలో కోహ్లీ ఇప్పటి వరకు 18 సిక్సర్లతో పాటు 44 బౌండరీలు కొట్టాడు.విరాట్ కోహ్లీతో పాటు ఇతర ఆటగాళ్లు కూడా సత్తా చాటడంతో ఆర్‌సీబీ మెరుగైన ప్రదర్శన చేస్తోంది. ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడి 8 విజయాలతో పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది. మరో విజయం సాధిస్తే ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు కానుంది. ఆర్‌సీబీ తమ తదుపరి మ్యాచ్‌ను లక్నో సూపర్ జెయింట్స్‌తో శుక్రవారం ఆడనుంది.

# యుద్ధం వద్దంటూ పాక్ క్రికెటర్ల వేడుకోలు

పహల్గామ్ దాడికి భారతదేశం దీటుగా స్పందించింది. భారత వైమానిక దళం పీఓకేలోని 9 ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. ఇందుకు ‘ఆపరేషన్ సింధూర్’ అని పేరు పెట్టింది. ఈ క్రమంలో భారత క్రికెటర్లు ఈ ప్రతీకార చర్యతో సంతోషంగా ఉన్నారు. మరోవైపు, పాకిస్తాన్ ఆటగాళ్లు మాత్రం కాపాడాలంటూ వేడుకుంటున్నారు. భారతదేశం, పాకిస్తాన్ నుంచి కొంతమంది ఆటగాళ్లు ఈ పరిస్థితిపై ఇన్‌స్టా కథనాల ద్వారా వెల్లడించారు.పీఓకేలో వైమానిక దాడి తర్వాత, గౌతమ్ గంభీర్, వరుణ్ చక్రవర్తి, సురేష్ రైనా వంటి క్రికెట్ స్టార్లు భారత వైమానిక దళం విజయం పట్ల సంతోషంగా ఉన్నారు. ‘ఆపరేషన్ సింధూర్’ అని ఇన్‌స్టా స్టోరీలో పంచుకున్నారు. కానీ, పాకిస్తాన్ క్రికెటర్ల పరిస్థితి భారతీయులలా లేదు. వాళ్ల ఇన్‌స్టా స్టోరీ చూస్తుంటే, యుద్ధం అనే పేరు వింటేనే భయపడుతున్నట్లు అనిపిస్తుంది. పాకిస్తాన్ ఆల్ రౌండర్ హసన్ అలీ తన ఇన్‌స్టా స్టోరీలో %-% యుద్ధం పరిష్కారం కాదు, శాంతియే పరిష్కారం అంటూ రాసుకొచ్చాడు. మేం శాంతిని కోరుకుంటున్నాం, యుద్ధం కాదంటూ తేల్చేశాడు.పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ సోహైల్ తన్వీర్ భార్య కోమల్ ఖాన్ కూడా ఒక ఇన్‌స్టాగ్రామ్ కథనాన్ని పోస్ట్ చేసి, యుద్ధం అమాయక పౌరుల ప్రాణాలను తీయడం ద్వారా ఏమి సాధిస్తుంది అంటూ రాసుకొచ్చింది. ఓ అల్లాహ్, పాకిస్తాన్‌ను, మనందరినీ, మన సైనికులను రక్షించు’ అంటూ రాసుకొచ్చింది.

తెలుగు-వెలుగు





## బాలీవుడ్ అమీర్‌తో అల్లు అర్జున్ భేటీ

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్‌ను అల్లు అర్జున్ కలిశారు. ముంబయిలోని ఆమిర్ నివాసానికి వెళ్లిన బన్నీ ఆయనతో కలిసి కొంత సమయం ముచ్చటించారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతుండగా.. అభిమానులు వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందేమోనని ఆశిస్తు న్నారు. ఇటీవల ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహా భారతం' గురించి తెలిపారు. అందులో అగ్ర కథానాయకులు భాగం కానున్నట్లు- చెప్పారు. దీంతో బన్నీ ఈ ప్రాజెక్ట్ లో నటించనున్నారా అనే సందేహాలు వస్తున్నాయి. ప్రస్తుతం అట్లీ- సినిమాతో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఇందులో ఆయన ద్విపాత్రాభినయంలో నటించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయో గించనున్నారు. దీనికోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థను ఇటీ-వల సంప్రదించారు. ఇందులో హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు- తెలిపారు.


## రాణి అహల్యాబాయి జీవిత చరిత్ర

### - చిత్రం తీస్తామని వెల్లడించి మహా సీఎం

ఇప్పటికే ఎంతోమంది ధీరుల బయోపిక్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్న క్రమంలో తాజాగా మరాఠీ రాణి అహల్యా బాయి హోల్కర్ జీవితం తెరకెక్కనుంది. ఆమె జీవితగాథ ఆధారంగా సినిమా తీయ నున్నట్లు- మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ప్రకటించారు. రాణి అహల్యా బాయి హోల్కర్ 300వ జయంతిని పురస్కరించుకొని మహారాష్ట్ర రాష్ట్రమంతటా కొన్ని ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టింది. అలానే ఆమె జీవితం ఎంతోమందికి స్ఫూర్తి అని అందుకే సినిమాగా ప్రేక్షకుల కు అందించాలని నిర్ణయించుకున్నట్లు- సీఎం తెలిపారు. దీనిపై ఇప్పటికే చర్చలు ప్రారంభ మైనట్లు వెల్లడించారు. మరాఠీతో పాటు ఇతర భాషల్లోనూ ఈ సినిమా విడుదల చేయనున్నట్లు చెప్పారు. దూరదర్శన్, ఇతర ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలోనూ రాణి అహల్యా బాయి హోల్కర్ బయోపిక్ అందు బాటులో ఉండేలా చూస్తామని అన్నారు.ఇటీవలే మరాఠా యోధుడు శంభాజీ మహారాజ్ వీరగాథ 'ఛావా' ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా విడుదలైన అన్ని భాషల్లోనూ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్న 'ఛావా' ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటు-లో ఉంది.



## ఓటిటిలోకి వచ్చేస్తున్న నితిన్ రాబిన్‌హుడ్




'సంక్రాంతి వస్తున్నాం', తదితర చిత్రాలను ఒకే సమయంలో అటు- ఛానల్‌లో, ఇటు- ఓటీటీలోకి తీసుకొచ్చింది 'జీ 5' సంస్థ. ఇప్పుడు 'రాబిన్‌హుడ్' విషయంలోనూ అదే ఫాలో అవుతోంది. మే 10న సాయంత్రం 6 గంటలకు ఈ సినిమా 'జీ తెలుగు' ఛానల్‌లో ప్రసారం కానుందని సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల తెరకెక్కించిన చిత్రం 'రాబిన్‌హుడ్'. ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాతోనే తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. మార్చి 28న థియేటర్లలో విడుదలైందీ సినిమా. రామ్ అలియాస్ రాబిన్‌హుడ్ (నితిన్) ఎవరూ లేని అనాథ. తనలాంటి తోటి పిల్లలతో కలిసి ఓ అనాథ శరణాలయంలో ఆశ్రయం పొందుతుంటాడు. ఆకలి, అవసరాల కోసం నేరాలబాట పట్టిన రామ్.. తెలివిగా చోరీలు చేస్తూ అనాథ శరణాలయాలకు అండగా నిలుస్తుంటాడు. పెరిగి పెద్దయ్యాక కూడా అదే బాటలో అతడి ప్రయాణం కొనసాగుతుంది. బంగారం చోరీ కేసులో ఐపీఎస్ అధికారి విక్టర్ వర్గీస్ (షైన్ టామ్ చాకో) చేతికి చిక్కినట్లే చిక్కి త్రుటిలో తప్పించుకున్న రామ్, కొన్నాళ్ల తర్వాత నేరాలబాట వీడి ఉద్యోగం చేయాలనుకుంటాడు. అలా జాన్ సున్నిపెంట అలియాస్ జాన్ స్నో (రాజేంద్రప్రసాద్) నడుపుతున్న ఇండియాస్ నంబర్‌వన్ సెక్యూరిటీ- ఏజెన్సీలో చేరి, ఆస్ట్రేలియా నుంచి వచ్చిన నీరా వాసుదేవ్ (శ్రీలీ) రక్షణ బాధ్యతల కోసం రంగంలోకి దిగుతాడు. అసలు ఎవరీ నీరా వాసుదేవ్? ఆమె ఇండియాకి ఎందుకొచ్చింది?అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం చేస్తున్న డ్రగ్ మాఫియా ఆమెని ఎందుకు టార్గెట్ చేసింది?అపాయంలోఉన్న నీరా వాసుదేవ్‌కి రామ్ రక్షణ కల్పించాడా లేదా?అనేది మిగతా కథ.

## వినోదాత్మక చిత్రం సింగిల్

### - నవ్వించడం కష్టమన్న నటి కేతిక శర్మ




'ఆద్యంతం వినోదంతో నిండిన సినిమా 'సింగిల్'. ఈ చిత్రం చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటూనే ఉంటారని అంటోంది నటి కేతిక శర్మ. శ్రీవిష్ణు జంటగా నటించిన ఈ చిత్రాన్ని కార్తీక్ రాజు తెరకెక్కించారు. ఇవానా మరో కథానాయిక. ఈ సినిమా ఈనెల 9న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో కేతికహైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది. గీతా ఆర్ట్స్ సంస్థలో చేయాలని ఎప్పటి నుంచో నా కోరిక. అది ఈ సినిమాతో నెరవేరినందుకు ఆనందంగా ఉంది. నేను ఈ కథ వింటున్నంత సేపు నవ్వుతూనే ఉన్నా. ఇది పూర్తిగా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా ముస్తాబైంది. దీంట్లో ప్రేమకథ కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇందులో నేను పూర్వా అనే పాత్రలో కనిపిస్తాను. తను చాలా ప్రాక్టికల్‌గా ఉండే అమ్మాయి. ఈ కథలో ఎమోషన్ తన పాత్ర ద్వారానే వస్తుంది. ఈ పాత్ర అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుందని తెలిపింది. ఈ చిత్ర విషయంలో కామెడీ నాకు చాలా కష్టంగా అనిపించింది. ఎందుకంటే వినోదం పండించడం అంత తేలికేం కాదు. అందులోనూ కామెడీ టైమింగ్ విషయంలో శ్రీవిష్ణును మ్యాచ్ చేయడం మరింత కష్టం. ఈ సినిమాలో ఇంటర్వెల్ ఎపిసోడ్ చాలా సవాల్‌గా అనిపించింది. ప్రేక్షకులు పొట్టచెక్కలయ్యేలా నవ్వుకునేలా కార్తీక్ ఈ చిత్రాన్ని రూపొందించారని చెప్పింది. రాబిన్‌హుడ్'లోని నా ప్రత్యేక గీతం 'అదిదా సర్‌ప్రైజ్'కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషాన్నిచ్చింది. అయితే ఆ పాట విషయంలో తలెత్తిన వివాదం నుంచి ఓ విషయం నేర్చుకున్నా. భవిష్యత్తుల్లో అలాంటి పాటలు చేసేటప్పుడు స్టెప్పుల విషయంలో మరింత జాగ్రత్త వహించాలని నిర్ణయించుకున్నా. ప్రస్తుతం నేను హిందీలో ఓ సినిమా చేస్తున్నా. అలాగే తమిళ తెలుగు ద్విభాషా చిత్రం ఒకటి చేస్తున్నా. మరికొన్ని సినిమాలు లైనప్‌లో ఉన్నాయి. వాటి వివరాల్ని త్వరలో ప్రకటిస్తారని కేతిక తెలిపింది.

## తెలుగు వెబ్ సీరిస్‌లోకి కోవై సరళ

లేడీ కమెడియన్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే పేరు కోవై సరళ. అప్పట్లో ఇండస్ట్రీలో ఆమె పేరు మారుమోగింది. ముఖ్యంగా బ్రహ్మానందం, కోవై సరళ జోడికి ప్రత్యేకంగా ఫ్యాన్స్ ఉండేవారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అనేక చిత్రాల్లో నటించి, తనదైన బాషతో డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్ తో దాదాపు రెండు దశాబ్దాల పాటు కోవై సరళ అందరినీ మెప్పించింది. అయితే కారణాలు ఏవైనా ఆమె కొంతకాలంగా తెలుగు సినిమాలకు దూరమైంది. తెలుగు అని కాదు తమిళంలో కూడా అడపాదడపా సినిమాలు చేస్తోంది. అలా తెలుగులో డబ్ అయ్యి వచ్చిన సినిమాలను మాత్రమే తెలుగు వాళ్ళు చూసి ఆనందించాల్సిన వస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఇప్పుడు కోవై సరళ ఓ తెలుగు వెబ్ సీరిస్ లో ఎంట్రీ ఇస్తోందట. యంగ్ హీరోయిన్ రీతూ వర్మ, శివ కందుకూరి జంటగా నటిస్తున్న వెబ్ సీరిస్ 'దేవిక అండ్ డానీ'. ఈ సిరీస్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ ఇటీవలే రిలీజ్ అయింది. రీతూవర్మ కు ఇదే మొదటి వెబ్ సీరిస్. 'శ్రీకారం' మూవీ ఫేమ్ బి. కిశోర్ ఈ వెబ్ సీరిస్ ను డైరెక్ట్ చేశాడు. అతనితోపాటు- ఇందులో సూర్య వశిష్ఠ, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జయ్ క్రిష్ దీనికి మ్యూజిక్ అందించాడు. త్వరలో ఈ వెబ్ సీరిస్ జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. మరి కోవై సరళ కామెడీ కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న తెలుగువారికి ఆమె ఈ వెబ్ సీరిస్ తో ఎలాంటి వినోదాన్ని పండిస్తుందో చూడాలి.



## న్యూ బిగినింగ్స్ అంటూ అతడి ఫొటో షేర్ చేసిన సమంత.. అందరి మదిలో కొత్త ఆలోచనలు

టాలీవుడ్ స్టార్ హీరో సమంత కొన్ని సంవత్సరాల క్రితం నాగ చైతన్య నుండి విడిపోయిన సంగతి తెలిసిందే. ఎంతో అన్యోన్యంగా ఉన్న ఈ జంట ఎవరు ఊహించని విధంగా విడిపోయారు. విడాకుల తర్వాత నాగ చైతన్య రెండో పెళ్లి చేసుకున్నా సమంత మాత్రం సింగిల్‌గా ఉంటుంది. ఆ మధ్య మయోసైటిస్ బారిన పడ్డ సమంత సినిమాలకి కూడా బ్రేక్ ఇచ్చింది. ఇక ఇప్పుడు తిరిగి సినిమాలు చేస్తుంది. సమంత నిర్మాతగా కూడా యాక్టివ్ అవుతోంది. సమంత తన సొంత బ్యానర్ ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ లో శుభం చిత్రం నిర్మించగా, ఈ చిత్రం మే 9న రిలీజ్ కి రెడీ అవుతోంది.గత కొద్ది రోజులుగా ఈ మూవీ ప్రమోషన్ కార్యక్రమాలలో యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటుంది. రీసెంట్‌గా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లోను సమంత పాల్గొంది. అయితే తాజాగా సమంత తన ఇన్‌స్టాలో కొన్ని ఆసక్తికర ఫొటోలు పంచుకుంది. దానికి కామెంట్‌గా చాలా పెద్దదారే దాటి కానీ ఈసారి బలంగా తయారయ్యాను.. ఇక కొత్త ప్రయాణం మొదలైంది.. అంటూ చివరిగా శుభం సినిమా రిలీజ్ డేట్ పెట్టి ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ షేర్ చేసింది . అయితే సమంత షేర్ చేసిన ఒక ఫొటోలో ఆమె దర్శకుడు రాజ్ తో కనిపించింది.. గత కొద్దిరోజులుగా వీరిద్దరూ త్వరలో పెళ్లి చేసుకుంటారు అన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో సమంత అతనితో ఉన్న ఫొటోలు షేర్ చేయడం అందరిలో అనేక అనుమానాలు కలిగిస్తుంది.కొంతకాలంగా సమంత.. రాజ్ నిడిమోరుతో డేటింగ్ లో ఉన్నట్లు తెగ ప్రచారం నడుస్తుంది. కొన్ని సందర్భాల్లో వీరిద్దరూ జంటగా కూడా కనిపించారు. రాజ్ నిడిమోరు ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ దర్శకుల్లో రాజ్ ఒకరు. ఫ్యామిలీ మ్యాన్ 2లో సమంత విలన్ గా నటించింది. అదే విధంగా రాజ్ తెరకెక్కించిన హనీ బనీ వెబ్ సిరీస్ లో కూడా నటించింది. ఆ సమయంలో వీరి మధ్య పరిచయం మొదలై అది ప్రేమగా మారిందని అంటున్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656